అమృతాంజన్‌వారి
త్వామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

మీరు
ఈ వారం
"ఆంధ్ర సచిత్ర వారపత్రిక"
చదివినారా?

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 133 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 12-8-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

కేరళపై లోక్‌సభలో ప్రత్యేక చర్చకు ప్రధానమంత్రి సమ్మతి

దాదాపు గంటసేపు వాగ్వాదం

దౌర్జన్యాల నెదుర్కొనడానికి కమ్యూనిస్టేతర పక్షాలతో ఐదులక్షలమంది వలంటీర్లు

ఢిల్లీ, ఆగస్టు 11: కేరళ పరిస్థితిని గురించి ఏదోఒక రోజున సభలో చర్చించడానికి తాను సుముఖుడనేనన్నారు ప్రధాన మంత్రి శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ నెహ్రూ కేరళ పరిస్థితిపై చేసినప్రకటనలను చర్చించాలని శ్రీ డాంగే, కేరళలో రాజ్యాంగ హక్కులు మృగ్యమైన సంగతిని చర్చించాలని శ్రీ కె. బి. మీనన్ ప్రతిపాదించిన విరామ తీర్మానాలను సభాపతి త్రోసిపుచ్చారు. ఈ ప్రతిపాదనల విషయమై దాదాపు 50 నిముషాలు వాగ్వాదం జరిగింది. దేశీయాంగమంత్రి శ్రీ పంత్ చాలా తీవ్రంగా సమాధానాలు చెప్పారు.

ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ కె. బి. మీనన్ (కేరళ) వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలా చెప్పారు: "రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు కేరళలో కమ్యూనిస్టేతరులకు లేవు. రాజకీయ హత్యలు జరిగాయి. అమానుషంగా లాఠీలను ప్రయోగించారు. దెబ్బలు తిన్నవారు ఇప్పటికీ స్వస్థత లేకుండా ఆసుపత్రులలో ఉన్నవారిని నేను చూశాను. తిరువాంకూరు జిల్లాలో హత్యకావింపబడిన ఐగురుగురు కాంగ్రెస్ వాదుల అంత్యక్రియలకు వేలాదిమంది హాజరయ్యారు. ఆ కుటుంబాలకు చెందిన స్త్రీల ఆర్తనాదాలు ఇంకా నా చెవులలో వినిపిస్తున్నాయి. కేరళలో అధికులు కమ్యూనిస్టులు కారు. ఇది యావద్భారత దేశప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు ప్రమాదకరమైన విషయం."

డాంగే జవాబు

కేరళ పరిస్థితిని లోక్‌సభలో కూలంకషంగా చర్చించడానికి అధ్యక్షతం వహించేదనీ, తాను అందుకు సిద్ధంగానే ఉన్నాననీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే చెప్పారు. కేరళలో హత్యగావింపబడిన మనుష్యులు ఏ పార్టీకి చెందినవారో తెలిసికొంటే అసలు సంగతి తెలుస్తుందన్నారు. "ఇతర రాష్ట్రాలలో మామిరిగా కేరళలో కూడా హత్యలు జరిగాయి కాని హత్యగావింపబడిన వారందరూ తమవారేనని రాజకీయ పార్టీలు చెప్పుకుంటూ, వీటిని రాజకీయ హత్యలుగా నిరూపించాలని కమ్యూనిస్టు ప్రతిపక్షాల వారు ప్రయత్నిస్తున్నారు. ఇది అసలు విచిత్రమైన విషయం" అన్నారాయన.

"కేరళలో ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను కాపాడే బాధ్యత తమదేనని మా పార్టీ ఒప్పుకుంది. ఐతే ప్రధాన మంత్రి కమ్యూనిస్టు ప్రభుత్వంపై ఆరోపణలు చేసేముందు యదార్థాలు తెలిసికొని ఉంటే బాగుండేది. కేరళ పరిస్థితిని గురించి కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరులు కలిసి దర్యాప్తు చేయవచ్చు" అని డాంగే సూచించారు.

న్యాయవిచారణకు కేరళ ప్రభుత్వం సిద్ధమే

శ్రీ హీరేన్ ముఖర్జీ (కమ్యూ)మాట్లాడుతూ, కేరళలో జరిగిన కొన్ని సంఘ

(5 వ జేపే చూడుడు)

5 లక్షల వలంటీర్లు

గోవిందమీనన్ వెల్లడి

బొంబాయి, ఆగస్టు 11: కేరళలో కమ్యూనిస్టులు ప్రేరేపిస్తున్న హింసాచర్యలకు ప్రజలుబెరికాకుండా ఉండేందుకు ఐదులక్షలమంది వలంటీర్లను ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్‌తో సహా ప్రజాస్వామ్య పక్షాలన్నీ నిశ్చయించాయని కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్ నేడు ఇక్కడ ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతిమండలంలోను ఐదు వేలమంది వలంటీర్లను సేకరిస్తారనీ వీరికి రక్షణ దర్యాప్తులలో శిక్షణ ఇస్తారనీ ఆయన తెలిపారు.

కేరళలో కమ్యూనిస్టుపార్టీ అస్వస్థజే అంతర్యుద్ధాన్ని ప్రారంభించిందనీ, పోలీసు చర్యకుముందు హైదరాబాదు సంస్థానంలో రజాకార్లు అనుసరించిన విధానాలను కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు.

కమ్యూనిస్టులు ప్రేరేపిస్తున్న హింసాచర్యలను అరికట్టేందుకు తీసికోవలసిన చర్యలను గురించి ప్రధాని శ్రీ నెహ్రూ ఆలోచిస్తున్నారన్నారు. హింసాకాండను రేపేందుకు కమ్యూనిస్టులు సొంత సైన్యాన్ని ఆయత్తం చేశారనీ, ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టకపోతే, వలంటీరుదళాలే ఇందుకు పూనుకోవలసి వస్తుందనీ ఆయన అన్నారు.

నంబూద్రిపాద్ ప్రకటన ఖండన

తిరువూర్, ఆగస్టు 11: ఐగులక్షల మంది వలంటీర్లకు సైనిక శిక్షణఇచ్చి, ఒక దళాన్ని ప్రతి పక్షాలు కేరళలో తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చేసిన ప్రకటనను కైస్తవ మతగురువు వపక్కన్ ఖండించారు. ఆరోపణకు ఆధారం ఏమీ లేదన్నారు.

ప్రజలలో ఉత్సాహం కలుగచేసేందుకు ఐగులక్షల శాంతిసేనను ఏర్పాటు చేయాలనీ తాము నిరశన దీక్షపట్టేనాటి, ఈ విషయంలో ప్రజాస్వామ్య పక్షాల నాయకులు హామీ ఇవ్వడం నిజమే అన్నారాయన.

రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడంలో ప్రభుత్వానికి సహకరించడమే ఈ శాంతిసేన లక్ష్యమన్నారు.

మణిపూర్ పోలీసులచే 1200 నాటుబాంబులు స్వాధీనం

నాగ విద్రోహులకు అమ్మజూపిన యిద్దరు వ్యక్తుల అరెస్టు

ఇంఫాల్, ఆగస్టు 9: గత రాత్రి మణిపూరి పోలీసులు, పౌన బజారులో యిద్దరు వ్యక్తులనుంచి 1200 నాటుబాంబులను స్వాధీనం చేసుకొన్నారు. తరువాత వారి నిద్దరినీ అరెస్టు చేశారు.

వీటిని గౌహతిలో ఒకరికదిక్కొన్నట్లు యీ యిద్దరూ వెలడ చేశారు.

ఈ ప్రేలుడు పదార్థులను నాగ విద్రోహులకు అధిక ధరలకు అమ్మడానికోసం వీరు తెచ్చిఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

సమ్మెవల్ల ఉక్కుఉత్పత్తికి దెబ్బ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఈ మధ్య జంషెడ్పూర్‌లోని ఉక్కు కర్మాగారంలో జరిగిన సమ్మెవల్ల 46400 టన్నుల ఉక్కు ఉత్పత్తి దెబ్బతిందనీ, దీని విలువ రు 2.78 కోట్లు అనీ నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు కార్మిక మంత్రి శ్రీ వందా జవాబు చెప్పారు.

తుకెరా గ్రామంనుంచి పాక్ సేనల పలాయనం

సుర్మా ప్రాంతంలో విచక్షణ లేకుండా నిర్విరామంగా కాల్పులు

షిల్లాంగ్, ఆగస్టు 10: తూర్పు పాకిస్తాన్ అస్సాం సరిహద్దున కచార్ జిల్లాకు చెందిన తుకెరా గ్రామాన్ని పాకిస్తాన్ సేనలు, ఈఉదయం ఆక్రమించుకోడానికి ప్రయత్నించగా, భారత పోలీసు బలాలు తరిమికొట్టాయని అధికారిత్వా తెలిసింది.

భారత భూభాగంలోని కరీంగంజ్ పంగా రోడ్డుపొడువునా పాకిస్తాన్ సేనలు ఈఉదయంవరకు నిర్విరామంగా కాల్పులు జరిపాయి. ఈ సాయంత్రం అందిన వార్తలను బట్టి, సుర్మా ప్రాంతంలో 13 మైళ్ళ సరిహద్దు పొడవునా పాక్ సేనలు విచక్షణలేకుండా ఫిరంగులు మరతుపాకులు భారత గ్రామాలపై గురిచూచి కాల్పులు సాగిస్తున్నట్లు తెలిసింది.

ఆగస్ 7 వ రంగపూర్ గ్రామంపై పాక్ సేనల కాల్పులవల్ల ఒక స్త్రీ మరణించింది. మరొకరికి గాయాలు తగిలాయి. ఆమగువాడు చండీనగర్ పై కాల్పులవల్ల ఒక స్త్రీ ఒక పురుషుడు గాయపడారు.

తుకెరాగ్రామం సంఘటన

తుకెరా గ్రామాన్ని క్రితం బుధవారం నాడు పాకిస్తాన్ సేనలు ఆక్రమించుకొన్నాయి. భారతి పరిహద్దుపోలీసులు శుక్రవారంనాడు ఆగ్రామంనుంచి పాకిస్తాన్ సేనలను తరిమివేశారు.

మళ్లా ఈ నెల వాగురూమున పాక్ సేనలు, దొంగచాటుగా గ్రామంలో ప్రవేశించి, అంతా క్రితం వదలిపెట్టి వెళ్లిన, కంగకాలు అడంకులు పదిలపరచుకోవడం మొదలుపెట్టారు. సుర్మానదికట్టున ఉన్న భారత పరిహద్దు పోలీసులు, ఇది పసిగట్టి పాక్ సేనలపై కాల్పులు ప్రారంభించారు. పాక్ సేనలు ఎక్కడపక్కడి వదలిపెట్టి పలాయనం చిత్తగించాయి.

సరిహద్దు తగాదాలు కాల్పులతో తేలవు

ప్రధానమంత్రి హితవు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ పార్లమెంటు కాంగ్రెసుపార్టీ సమావేశంలో భారత-పాకిస్తాన్ సరిహద్దు సంఘటనల విషయం ప్రస్తావించి, ఉభయదేశాల మధ్య సరిహద్దు తగాదాలు కాల్పులతో తేలవని, ఏవోగట్టి ఒప్పందాలు చేసుకొని వాటికి కట్టుబడి ఉంటేనే ఇవి పరిష్కారమవుతాయని చెప్పారు.

కచార్ సిల్చెట్ సరిహద్దున పాక్ సేనల అతిక్రమణసహా, ఇటీవలి సరిహద్దు సంఘటనలనుగురించి, సాధ్యమైనంత త్వరలో పార్లమెంటులో ప్రకటన చేస్తానని, ఈ సంఘటనల గురించి, స్వల్పవ్యవధి ప్రశ్నలు పూర్తి సమాచారం తెలపవలసిందని పార్లమెంటు సభ్యుల అభ్యర్థనలు అందాయనీ, శ్రీ నెహ్రూ తెలియజేశారు.

"భారత పాకిస్తాన్ సరిహద్దు సమస్యలు ఏమంతి పెద్ద సమస్యలు కావు. కానీ పాకిస్తానీలు ఆక్రమంగా భారత భూభాగంలోకి చొరబడటం, ఏదో కొంతస్థలం ఆక్రమించడం చికాకు కలిగిస్తోంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

కాల్పులు ఎంతమాత్రం తగవనీ, ఒకరు కాల్పులు జరిపితే, ప్రతీకారంగా కాల్పులు జరపవలసి వస్తుందని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

"ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులు సమావేశమై, ఏ ప్రాంతం ఎవరికి చెందినదో తేల్చుకొని ఒప్పందాలు కుదుర్చుకొనడం ఉత్తమం. ఆ ఒప్పందాలకు కట్టుబడి ఉండాలి. ఉభయదేశాల ప్రతినిధులు కుదుర్చుకొన్న ఒప్పందాలకు కట్టుబడి ఉండాలన్న మన సత్ప్రవర్తనం పాకిస్తాన్‌కు లేకపోతే, అది చాలా తీవ్రమైన విషయంగా పరిగణించాల్సి ఉంటుంది" అని ప్రధాన మంత్రి చెప్పారు.

నల్లగొండజిల్లాలో కలరావల్ల 210 మరణాలు

ఆరోగ్యశాఖసిబ్బంది, మందులకొరత: సత్వరచర్యలకై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 10: నల్లగొండజిల్లా మిరియాలగూడెం, హుజూర్‌నగరం, నల్లగొండ తాలూకాలలోని 80 గ్రామాలు కలరా జాడ్యానికి గురి అయినవి. ఇంతవరకూ 680 మందికి కలరా తగిలి 210 మంది మరణించారు అని నల్లగొండజిల్లాకు చెందిన నలుగురు శాసనసభ్యులు ఈ ఉదయం ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన సమర్పించారు.

కలరా జాడ్యం ప్రబలిన గ్రామాల వారు కొందరు భయపడి చుట్టుపట్ల గ్రామాలకు పరుగెడుతున్నందున జాడ్యం ఇతర గ్రామాలకు కూడా వ్యాపిస్తోంది. ఆరోగ్యశాఖాధికారులు జాడ్య నివారణకి తీసుకొన్న చర్యలు సంతృప్తిగా లేవు. లిగినంతే సిబ్బంది, మందులు లేవని వారంటున్నారు. జాడ్య నివారణకి వెంటనే గట్టి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము అనికూడా ఆ విజ్ఞాపనలో వుంది.

తుకెరా గ్రామం సంఘటన

తుకెరా గ్రామాన్ని క్రితం బుధవారం నాడు పాకిస్తాన్ సేనలు ఆక్రమించుకొన్నాయి. భారత పరిహద్దుపోలీసులు శుక్రవారంనాడు ఆగ్రామంనుంచి పాకిస్తాన్ సేనలను తరిమివేశారు.

మళ్లా ఈ నెల వాగురూమున పాక్ సేనలు, దొంగచాటుగా గ్రామంలో ప్రవేశించి, అంతా క్రితం వదలిపెట్టి వెళ్లిన, కంగకాలు అడంకులు పదిలపరచుకోవడం మొదలుపెట్టారు. సుర్మానదికట్టున ఉన్న భారత పరిహద్దు పోలీసులు, ఇది పసిగట్టి పాక్ సేనలపై కాల్పులు ప్రారంభించారు. పాక్ సేనలు ఎక్కడపక్కడి వదలిపెట్టి పలాయనం చిత్తగించాయి.

కంబోడియాకు విదేశాల వల్ల కలగే చిక్కులు

శ్రీ నెహ్రూతోసంప్రదించనున్నట్లు ప్రధాని సిహనౌక్ వెల్లడి

కలకత్తా, ఆగస్టు 10: కంబోడియాకు విదేశాలవల్ల కలిగే చిక్కులను గురించి శ్రీ నెహ్రూతో సంప్రదించి ఆయన సలహా పొందుతానని కంబోడియా ప్రధాని ప్రిన్స్ నొరొడొంసిహనౌక్ నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ సిహనౌక్ భారత దేశానికి ఆధికారపర్యటనకు వచ్చారు. ఇక్కడ మూడు రోజులు ఉంటారు. ఈయన వెంట ఈయన కుమారె, విదేశాంగమంత్రి శ్రీ సోక్‌పాన్, వైమానికశాఖ ప్రధానోద్యోగి చైనాలో రాయబారిగా నియమితుడైన లాంగ్ కే, ఆయన ఆంతరంగిక సహాయకార్లు వచ్చారు. విరిడండం విమానాశ్రయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ మజుందార్ స్వాగతం ఇచ్చారు. వీరు రేపు ఢిల్లీ వెడతారు.

"భారతి ప్రధానికి రాజకీయాలలో అనుభవం ఎంతో ఉంది. మా పొరుగు దేశాలతో కంబోడియాకు లేని చిక్కులను ఆయనతో సంప్రదించడంవల్ల, ఈ సమస్యల పరిష్కారానికి విస్పష్ట విధానాన్ని అనుసరించడానికి అవకాశం ఉంది." అన్నారాయన. శాంతి, స్వాతంత్ర్యాల కొరకు ప్రజలందరి మాదిరిగానే శ్రీ నెహ్రూ పట్ల కంబోడియా ప్రజలకు ఎనలేని గౌరవమన్నారు.

చైనాలోని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించిందువల్ల తమ విదేశాంగ విధానంలో మార్పు రాదని ఆయన తెలిపారు. చైనాతో మైత్రివల్ల ప్రపంచంలోనూ, ఆసియాలోను శాంతి నాపించడంలో ఉభయదేశాల శక్తిసమంజసంగా పరిస్థితిని పరిశీలించిన మీదట వాటిలో తాను పాలుపడంవల్ల వివాదం పరిష్కరించడానికి తోడ్పడడం సాధ్యమని గోచరించడము. పశ్చిమాసియా విషయంలో జరిగే సంభాషణలలో భారతదేశం పాలొనడానికి కూడా ఈ రెండు నూత్రాలూ

(4 వ పేజీ చూడుడు)

సెల్విన్ లాయిడ్‌తో రాబర్ట్ మర్ఫీ చర్చలు

లండన్, ఆగస్టు 10: అమెరికా అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధిగా పశ్చిమాసియాలో పర్యటించివచ్చిన శ్రీ రాబర్ మర్ఫీ లండన్‌లో బ్రిటిషు విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌తో చర్చలు జరుపుతున్నారు. సమితి సర్వసభ్య సమావేశంలో అనుసరించవిధానం గూర్చి పొందించడం లో ఈ చర్చలు బ్రిటిషు ప్రభుత్వానికి చాలా తోడ్పడగలవని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో ఈనాడు ఉన్న పరిస్థితి గురించి శ్రీ మర్ఫీ శ్రీ లాయిడ్‌కు నివేదిస్తారు.

గ్రీసు ప్రధానితో

ఏథెన్స్, ఆగస్టు 9: అమెరికా అధ్యక్షుని ప్రతినిధి శ్రీ మర్ఫీ నేటి రాత్రి ఇక్కడ మూడుగంటలసేపు గ్రీసు ప్రధాని శ్రీ కారమాన్లిస్‌తో, విదేశాంగమంత్రి శ్రీ ఇవాన్ జెలాస్ ఎవెరాఫ్‌తో సంభాషణలు జరిపారు.

వాగు పశ్చిమాసియా పరిస్థితి గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ చర్చలలో ఇక్కడి అమెరికా రాయబారి శ్రీ జేమ్స్ రిడిల్ బెర్గర్ కూడా పాల్గొన్నారు.

కెయిరోలో మర్ఫీకి అవమానం జరగలేదట

వాషింగటన్, ఆగస్ 10: అమెరికా అధ్యక్షుని ప్రతినిధి శ్రీ మర్ఫీ ఇటీవల కెయిరోలో సంయుక్త అరబ్ పబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో జరిపిన సంభాషణలు 'చాలా సంతృప్తిగా ఉన్నవని విదేశాంగశాఖ ప్రతినిధి గత రాత్రి ప్రకటించాడు.

ఇటీవల సెల్వెస్ విషయంలో గ్రీసు బ్రిటన్ దేశాల ప్రధాన మంత్రులు జరిపిన చర్చల ఫలితాన్ని శ్రీ ఎవెరాఫ్ శ్రీ మర్ఫీకి ఎరుకపరిచారట.

శ్రీ నాసర్ దర్శనంతోనూ శ్రీ మర్ఫీ చాలాసేపు వేచి ఉండవలసి వచ్చినదని వాగు స్నేహభావంతో మాట్లాడుకొనలేదని వచ్చిన వార్తలను ఖండిస్తూ విదేశాంగశాఖ ప్రతినిధి పైవిధంగా చెప్పారు.

కేరళ పరిస్థితిపై నిష్పాక్షికమైన విచారణ జరపాలి-నెహ్రూ

రాజకీయేతరవర్గాలనుంచికూడా సమాచారం అందినదని వెల్లడి

'కేరళపట్ల భారత ప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేక విధానాన్ని అనుసరించడంలేదు'

న్యూఢిల్లీ, ఆగస్టు 10: కేరళ పరిస్థితిపై నిష్పాక్షికమైన విచారణ జరపాలని తాము వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నట్లు నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అన్నారని తెలిసింది. ఒక్క కాంగ్రెస్ వాదులనుండి మాత్రమే కాక రాజకీయేతర వర్గాలనుండికూడా తమకు సమాచారం అందినట్లు ప్రధాని వెల్లడించారు. కేరళపట్ల భారతప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేకవిధానాన్ని అనుసరించడంలేదని ఆయన స్పష్టంచేశారు.

భారతప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేకవిధానాన్ని అనుసరించినా, మరొక వ్యతిరేకవిధానాన్ని అనుసరించినా- ఏ రాష్ట్రపరిపాలనలోనైనా జోక్యం కల్పించుకోవాలన్నది తమ అభిమతం కాదనీ, కాని వ్యక్తిస్వాతంత్ర్యం, భద్రతలకు భంగం వస్తే, అది తమకు తీవ్ర ఆందోళనను కలిగిస్తుందనీ ప్రధాన మంత్రి అన్నట్లు తెలిసింది.

శ్రీ నెహ్రూ విమర్శ కేవలం పాక్షికమైనదే అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చేసిన వ్యాఖ్యానాన్ని ప్రస్తావించి, కేరళ పరిస్థితిపై కాంగ్రెస్ వాదులనుండి మాత్రమే కాక, రాజకీయులతో సంబంధం లేని వారి నుండికూడా తమకు సమాచారం అందిందని వెల్లడించారు.

"వ్యక్తుల స్వాతంత్ర్యానికీ, భద్రతకు ఎలాంటి అవరోధం కలుగకుండా చూసేందుకు సుప్రీంకోర్టు ఉంది. అయితే రాజ్యాంగంలోని నిబంధనలను రాష్ట్రప్రభుత్వాలు అమలుపరచేటట్లు చూసే విధి కేంద్రప్రభుత్వానికి ఉంది. కేరళ ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం చేసికోవాలని, భారత ప్రభుత్వం ఈసడ్మాత్రంగా కూడా కోరడంలేదు. కాని ఆ రాష్ట్రంలో భద్రత లేదని తటస్థంగా ఉన్న రాజకీయేతరులు తెలిపారు, ఆ పరిస్థితిపై నిష్పాక్షికమైన విచారణ జరగాలి" అన్నారు శ్రీ నెహ్రూ.

క్విలన్ వద్ద పోలీసు కాల్పులకు కారణమైన పరిస్థితినిసరించి తాము కేరళ ముఖ్యమంత్రికి వ్రాశామని శ్రీ నెహ్రూ తెలిపారు. ఈ సంఘటనలకు ముఖ్యంగా కాల్పులకు ప్రధాని విచారం వెల్లడించారు. ఒకసారి కాల్పులు జరిగితే, దానివల్ల ఆందోళన ఇనుమడిస్తుందన్నారు.

కేరళపట్ల కేంద్రప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేక విధానాన్ని అనుసరించడం లేదనీ, ఆ రాష్ట్ర ప్రజల స్వాతంత్ర్యానికి భద్రతకు రక్షణకల్పించే విధానాన్ని మాత్రమే అనుసరిస్తాందనీ శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

'హిందూ' పత్రికలో సమ్మె విరమణ

కార్మికులకు, యజమానులకు రాజీ

మద్రాస్, ఆగస్టు 10: రేపటినుండి అంటే ఆగస్టు 12 తేదీనుండి హిందూ పత్రిక మరల వెలువడుతుందని హిందూ పత్రిక యజమానులు ప్రకటించారు.

కార్మికులు సమ్మెచేసిన ఫలితంగా హిందూపత్రికా ప్రచురణ ఆగస్టు 8 నుండి నిలిచిపోయినసంగతి తెలిసిందే.

"హిందూపత్రిక యజమానులకు కార్మికులకు రాత్రి 9-30 గంటలకు ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం పత్రికా యజమానులకు విచారం తెలుపుతూ వ్రాసియిచ్చినవెంటనే 11 వ తేదీనుండి ఉద్యోగంలోకి బర్తరఫ్ చేసిన కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ టి. జ. బాలసుందరంను పనిలో చెర్చుకుంటారు. సమ్మెదారు రేపటి నుండి పనిలో ప్రవేశిస్తారు" అని హిందూపత్రికా కార్యాలయం, నేషనల్ ప్రెస్ కార్మికసంఘం తరఫున ఒక ప్రకటన చేశారు.

స్కేడ్ గర్ల్స్ హైస్కూలు.

రాజమండ్రి

డి. కాం., యోగ్యతగాని లేక దానికి సమానమైన మరేదైన యోగ్యతగాని గల కమర్షియల్ ఇన్‌స్ట్రక్టర్, సెక్రటేరియల్ టరగతులకు పార్టుటైంకు, టైపు రైటింగు బోధించుటకు వెంటనే కావలెను. స్త్రీలుగాని పురుషులుగాని దరఖాస్తు చేసుకోవచ్చును. పురుషుడైన 35-45 సంవత్సరాల మధ్యవయస్సులో నుండవలెను. జీతం: లోకల్ బోర్డు స్కేలు. కరువు భత్యము: ప్రభుత్వము రేట్లు. ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు చేయవలెను

గుడివాడ మునిసిపాలిటీ

నోటీసు

ఈ మునిసిపాలిటీవారి 1948 మాడల్ డాడ్డి, ఏ. డి. కె. 477 లారీ యజమానులు చేయుటకు 19-8-58 తేదీన మ॥ 4 గం॥ల వరకు క్రింది సంతకము చారుచే సీలువేసిన టెండర్లు అందుకొనబడును.

టెండరు డాకుమెంట్లు కావలసిన వారు మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును. బండీని ఆఫీసు గంటలలో తనిఖీ చేసికొనవచ్చును.

గుడివాడ, 7-8-58. } డి. రామచంద్రారెడ్డి, మునిసిపల్ కమిషనరు.

గుంటూరు 1వ అడిషనల్ డిముకోర్టులో

O S 134/58

వాది: వేలుగూరి కోటయ్య సన్నుమేనేజింగ్ భాగస్వామివలుగూరి వెంకటరత్నం. 2 ప్రతివాది: కాగితాల్టి రామకృష్ణయ్య మరియు నిబ్బయ్య.

హామీ: కోట్లపాడు, పశ్చిమపల్లి తాలూకా పశ్చిమగోదావరి పట్టణము చాకులపరిపోరములకు ప్రతివాది మీద చాటాచేయుగా వేదరు విషయమై నీకు గల ఆక్షేపణ నిమిత్తం 16-8-58 వ తేదీన వాయిదా వేసివున్నాము. గనుక నీవు వాయిదాకంటే పగలు 10 గంటలకు స్వయంగాగాని లేక నీ తరఫున న్యాయవాదిని గాని కోర్టుకు హాజరై నీకుగల ఆక్షేపణలను కోర్టువారితో మనవి చేసికోవలసినదిగా తెలియచేయడమైనది.

పాటిబండ వెంకటప్పయ్య, వాది అడ్వకేట్.

ఆంధ్రా ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్

మచిలీపట్నం

నోటీసు

ఆంధ్రా ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్నం, వాటాదార్ల 32వ సాధారణ సంవత్సర సర్వసభ్యసమావేశము మచిలీపట్నం, మెయిన్ రోడ్, 21/271 వరకున్న కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసులో 1958 సెప్టెంబరు 18 వ తేదీ, శనివారం ఉదయం 11 గంటలకు యీ క్రింది విషయముల చర్చించుటకు సమావేశమగునని యీ నోటీసు ద్వారా తెలుపడమైనది.

1. 1957 సం॥నకు డైరెక్టర్ల రిపోర్టు, ఆడిట్ కాబడిన లెఖల స్టేటుమెంటు అంగీకరించి, ఆమోదించుట.

2. రోటేషన్ ప్రకారం రిటైరగు యిద్దరు డైరెక్టర్ల స్థానమునకు యిద్దరు డైరెక్టర్లను ఎన్నుకొనుట.

3. రాజీనామా చేసిన డైరెక్టరు స్థానమునకు ఒక డైరెక్టరును యెన్నుకొనుట.

4. లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ నుండివచ్చిన ధనమును పంపకము చేయు విషయమై ఆలోచించుట.

5. 1958 సం॥నకు ఆడిటర్లను నియమించి వారి పారితోషకము నిర్ణయించుట.

గమనిక: 1. కంపెనీ వాటాల మార్పుదల పుస్తకములు 1958 సెప్టెంబరు 1 వ తేదీనుండి 1958 సెప్టెంబరు 18 వ తేదీ వరకు రెండు రోజులు కలిసి మూసియుంచబడును.

2. సమావేశమునకు హాజరై ఓటుచేయు వధికారముగల ప్రతి సభ్యుడు తనకు మారుగా సమావేశమునకు హాజరై ఓటుచేయుటకు ఒకరినిగాని అంతకంటే యెక్కువమందిని గాని ప్రాక్సీలుగా నియమించవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీలో వాటాదారుగా నుండ నవసరము లేదు.

(బోర్డువారి ఉత్తర్వులతో)

పి. ఎల్. నారాయణరావు బి. ఏ. డి. కాం; (బి.ఎం.సి)

ప్రిన్సిపల్ ఆఫీసరు

మచిలీపట్నం: 20-7-58.

రాష్ట్రవార్తలు

బుచ్చిరెడ్డిపాలెం

శ్రీ బెజవాడ పాపిరెడ్డి, శ్రీ వెంకటకృష్ణారెడ్డిలకు గిరిజాటాకీసులో సత్కారం జరిగింది. శ్రీ వాకాటి పెంచలరెడ్డి అధ్యక్షతన సభ జరిపారు. శ్రీ పార్లా యానాదయ్య సత్కారపత్రం సమర్పించారు. శ్రీ గంగారమణయ్య, శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి, శ్రీ కండవరపు రామదండారెడ్డి, జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ ఉపన్యసించారు.

వెంకటగిరి

పంచాయతీ సభ్యులు సమావేశమై ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ జి. సాంబశివరావు పన్నుల బాకీల వసూళ్లపట్ల చూపిన శ్రద్ధను, అంటువ్యాధుల వ్యాప్తి సమయంలో చేసిన కృషిని ప్రశంసించారు. శ్రీ జె. రాజగోపాలరావు సత్కారం చేశారు.

ఎరువసభ సభ్యులు శ్రీ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి, శ్రీ బెజవాడ పాపిరెడ్డి, లకు శ్రీ డి. యస్ రెడ్డి అధ్యక్షతన శ్రీయుతులు మరుపూరు కోదండరామరెడ్డి, పెళ్లకూరు రామచంద్రరెడ్డి, ఎ. రంగయ్య, గండవరం రామచంద్రరెడ్డి, ఉపన్యసించారు. శ్రీ మునిరామయ్య బృందం పాటకచేరి చేశారు.

అర్తమూరు

గ్రామ యువక సంఘం గ్రామ పంచాయతీ అధ్యక్షులిని తొడ్పాటుతో రు 120 పాడుపు ఉద్యమానికి వసూలు చేశారు.

ప్రొద్దుటూరు

కమ్యూనిస్టుపార్టీ అధ్యర్యాన గత నెల 29 వ శ్రీ బై. ఈశ్వరరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ ఆర్. చంద్రమౌళిరెడ్డి ప్రసంగిస్తూ జిల్లా ప్రణాళికా సంఘం, అభివృద్ధికేంద్రాల నిర్వహణ సంఘాలలో ప్రతిపక్షాలను తీసుకోకపోవడం ప్రజాస్వామ్య వ్యతిరేక మన్నారు. శ్రీ లేరియెల నాగిరెడ్డి, జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు సమీక్షించారు. ప్రజావిజయంబుర్రకథ కాలక్షేపం జరిగింది.

ఖమ్మంమెట్టు

శ్రీ తాతుభక్తి గంటాల నారాయణరావు కళాశాల విద్యార్థి సంఘం యెన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ యు. సీతారామరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. రామదాస్ కార్యదర్శులుగా శ్రీ యు. తులసి మామునూరు సరసింహారావు, కె. రామకృష్ణ యెన్నికైనారు.

ఖమ్మం

శ్రీ తాతుభక్తి గంటాల నారాయణరావు కళాశాల విద్యార్థి సంఘం యెన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ యు. సీతారామరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. రామదాస్ కార్యదర్శులుగా శ్రీ యు. తులసి మామునూరు సరసింహారావు, కె. రామకృష్ణ యెన్నికైనారు.

ఆళ్లగడ్డ

మహిళల కుట్టుపని కేంద్రంలో ఇటీవలజిల్లా యువజన కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ వి. నందీశ్వరరావు అధ్యక్షతను సభ జరిగింది. ఎరువసభ సభ్యుడు శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య, శ్రీయుతులు బి. వి. సుబ్బారావు, ఆర్. వెంకటాద్రిరావు సభాధ్యక్షుడు సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. గ్రామంలో బీద మహిళలకోసం ఒక శిక్షణాశాలను, ఏదో ఒక కుటీరపరిశ్రమ నెలకొల్పాలని సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి ఎం. సుశీలమ్మ ప్రభుత్వాన్ని, ప్రజాసంఘాలనుకోరారు. శ్రీమతి జి. వెంకటసుబ్బమ్మ వందన సమర్పణచేశారు.

పెదబుడ్డిడి

గ్రామపంచాయతీకి నూతనంగా అధ్యక్షులు, సభ్యులు ఎన్నికయిన సందర్భములో నాగూరుమండల కాంగ్రెసు అధ్యక్షులు సన్మానంచేశారు.

శ్రీ దేవులపల్లి ఆదినారాయణ అధ్యక్షతవహించారు. పంచాయతీ అధ్యక్షులకు, మండలకాంగ్రెసు అధ్యక్షులు గ్రామకాంగ్రెసు సంఘం సభ్యులు పత్రాలు సమర్పించారు. అభివృద్ధి కార్యక్రమంలో కిక్షివందన లేకుండా కృషిచేసి అందరూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈసమావేశంలో సభ్యులు అందరూ హాజరయినందుకు అధ్యక్షులు కృతజ్ఞత తెలియజేశారు. శ్రీ కొత్తల్లి రామినాయుడు తితిక్షలు మాట్లాడారు. పచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాడు జరుగవలసిన కార్యక్రమం నిర్ణయించారు.

శ్రీ రావుపల్లి నరసింగరావు వందన సమర్పణచేశారు.

నరసన్నపేట

కోటబొమ్మాళి అభివృద్ధి కేంద్రం ఉపాధ్యక్షులుగా శ్రీ తిర్రికామి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కాకొల్లువారిపల్లె

బోరుమాయ్యార్ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. రామయ్య జబిలీ అయిన సందర్భంలో పాఠశాలఉపాధ్యాయులు వారి గౌరవార్థం విందు చేశారు.

శ్రీ ఆర్. నారాయణ అధ్యక్షతన వహించారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ పాఠశాల అభివృద్ధికి వారి కృషిని ప్రశంసించారు. పంచాయతీబోర్డు అధ్యక్షులు మేడపాని చెన్నకేశవులుగారు వందన సమర్పణచేశారు.

బందరు

జాతీయ సేవాసంఘం, బాలవికాస జనవరి కాంగ్రెసు అధ్యర్యాన శ్రీ ఆంధ్ర వెంకటపతి అధ్యక్షతన ఆంధ్ర శేషరి హాలులో తిలక్ వర్ధంతి జరిగింది. చిట్టా బాలకృష్ణశాస్త్రి, కె. పూర్ణచంద్రరావు, అల్లంరాజు వెంకటరావు, కె. బి. రామిరెడ్డి, కొత్త వర సభ్యులైన శ్రీ జి. పి. సుబ్బయ్య, శ్రీ కేసరిరంగారెడ్డి, శ్రీ గుడిపాటి బిజ్జిరెడ్డిగారు, పోరాయణాపురం, పెద్దజీతళాపురం, సింగవరం, పోతుయూరు మల్లవల్లి, ఈర్నపాడు, కడమల కాల్వ, మొదలగు గ్రామాలలో పర్యటించారు. ప్రజలు తమ గ్రామాలకు సరియైన రహదారి సౌకర్యాలు లేవనీ, ఉన్న జిల్లా బోర్డు రోడ్లు కూడా సరియైన స్థితిలో లేవనీ, తెలియజేశారు. 4 వ తేదీన పర్యటనలో పాలాన్న పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్య హాయకత్వాన రహదార్ల ఇంజనీయరుతో కోడూరు-ఓంకారం రోడ్డుబండి ఆత్మకూరు-పెసరవాయి రోడ్డు, పరతిజాటూరు - నారాయణాపురం రోడ్డు మరమ్మతులను గూర్చి చర్చించగా కోడూరు ఓంకారం రోడ్డు వకు రైల్వే స్టేషను నుంచి రు 13,000 మంజూరు అయినట్టున్నా, పరతిజాటూరు, నారాయణాపురం రోడ్డు మరమ్మతులకుగాను రూ 500 ప్రత్యేకించి నట్లున్నా త్వరలోనే రోడ్డు సరిగతులు పూర్తిగా స్వయంగా తెలిసికొనవలసి యున్నదనీ తెలియజేశారు. శ్రీ చాంద్ బాషా వందన సమర్పణ చేశారు.

గుంటూరు

శ్రీ శ్యామప్రబ్రహ్మ గానసభి అధ్యర్యాన ఈ నెల 2 తేదీ సాయంకాలం దండయ్య పంతులు హాలులో యస్. బాలచందర్ (మద్రాసు) వీణకచ్చేరి చేశారు. శ్రీ లాల్‌గుడి జి. జయరామన్ ఫిడేలు, శ్రీ పళని సుబ్రహ్మణ్యంపిళ్లై మృదంగం వాయించారు. శ్రీ బిందుమాధవి శ్రీనివాసాచార్యులు స్వాగతమిచ్చి సభ్యులు, పురజనులు సహకారం అర్థించారు.

కావలి

బోర్డు బహుళార్థ సాధక పాఠశాలకు దాదాపు 14 ఏళ్లు ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి, పదవీ విరమణచేసిన శ్రీ యరసుడిపాటి కోదండరామయ్యకు ఉపాధ్యాయ సంఘం ఇటీవల సన్మానించారు. శ్రీ కాసుఖేల రామస్వామిరావు (ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు) అధ్యక్షత వహించారు. శ్రీ కోదండరామయ్యకు గద్యపద్యములందు సన్మాన పత్రాలను సమర్పించారు. స్వరాంగుళీయకమును, నూతన వస్త్రమూల్యాదులను సమర్పించి వారి మేధాశక్తినీ, క్రమశిక్షణా విధానమును పలువురు ఉపాధ్యాయులు ప్రశంసించారు. శ్రీ కోదండరామయ్య తిమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత వెల్లడించారు.

సెటిల్‌మెంటు అయిన భూములు

దివితాలూకా రైతు కాంగ్రెసు వినతి

చల్లపల్లి, ఆగస్టు 8: జమీందారీలు రద్దు అయిన అనంతరం, జమీందారీ గ్రామాలలో సెటిల్ మెంటు అయిన భూములను ప్రభుత్వం సంటనే స్వాధీనపరచుకుని పేద రైతులకు ఇవ్వాలని ఇటీవల ఈ గ్రామంలో జరిగిన దివితాలూకా రైతు కాంగ్రెసు మహాసభి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మహాసభికు పార్లమెంటు సభ్యుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహించారు. వివిధ ప్రాంతాల నుండి దాదాపు 500 మంది రైతు ప్రతినిధులు హాజరయ్యారు. ఎరువ సభ సభ్యుడు శ్రీ గొటిపాటి బ్రహ్మయ్య సభిని ప్రారంభించారు. రైతులకు కౌవలసిన ఎరువులు, పనిముట్లు సకాలంలో అందేటట్లు చెయ్యాలనీ, వ్యవసాయశాఖ శ్రద్ధవహించి మంచి విత్తనాలు సరఫరా చెయ్యాలనీ ఆయన సూచించారు. దేశంలో సామ్యవాద వ్యవస్థ ఏర్పాటుకు కృషి జరుగుతున్న ఈ సమయంలో భూసంస్కరణల పట్ల వ్యతిరేకతను ప్రదర్శించరాదని ఆయన ప్రజలకు హితవుచెప్పారు. శ్రీ వేమూరి నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం నీటిపారుదల వసతులను అధికం చెయ్యాలని అర్థించారు. శ్రీ తుమ్మల బసవయ్య లంకలలోని రైతుల ఇబ్బందులను తొలగించటానికి కృషి జరగాలన్నారు. శ్రీయుతులు తోట వెంకటకృష్ణయ్య, పసగంటి రాధాకృష్ణశర్మ, తిమ్మబత్తుల లక్ష్మీనరసయ్య మొదలైన వారు కూడా ప్రసంగించారు.

ప్రతి సంవత్సరం జూన్ 1 వ తేదీలోగా రైతులకు ఎరువులు, మంచి విత్తనాలు సరఫరా చెయ్యాలనీ, దివితాలూకాలోని బంజరు భూములను పేదరైతులకు వాయిదాలపై డబ్బు చెల్లించే పద్ధతిన ఇవ్వాలనీ, ఎడురు మొండివద్ద పంపింగ్ ప్రాజెక్టును నిర్మించాలనీ, గుండేరు ముంపు నివారణ పథకాన్ని వెంటనే అమలు జరపాలనీ, భూతపతికి పరిమితి నిర్ణయించినట్లుగా, అన్ని రంగాలలో సంపాదనకు పరిమితిని నిర్ణయించాలనీ మహాసభి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సెటిల్ మెంటులో రైతులకు జరిగిన అన్యాయాలను గురించి, లంక భూముల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి పరిశీలన జరిపి, ప్రభుత్వానికి నివేదికను అందజేసేందుకు శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, మండలి వెంకటకృష్ణారావు, ఎం. ఆర్. కె. శర్మ, కె. శ్రీనివాసరావు ప్రభృతులతో ఒక ఉపసంఘాన్ని మహాసభి నియమించింది.

జట్లపాలెంలో మహిళా మండలి ఏర్పాటు

కాకినాడ పిఠాపురం, ఆగస్టు 8: పెంటపాడు జాతీయ విస్తరణ సేవా కేంద్ర అధ్యర్యాన ఇటీవల జట్లపాలెం గ్రామంలో నూతనంగా మహిళామండలి ఏర్పాటయింది. సాంఘిక విద్యాప్రచారకులు కుమారి పి. అన్నపూర్ణదేవి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. "పంచవర్ష ప్రణాళిక మహిళాభ్యుదయం" అనే విషయంపై ఆమె ప్రసంగించారు. మండలి కార్యదర్శినికి దిగువ సభ్యురాండ్రు ఎన్నికయ్యారు: శ్రీమతి వి. వరలక్ష్మి (అధ్యక్షురాలు), కోదూరి వెంకాయమ్మ (కార్యదర్శి), జి. సీతామహమ్మ (కోశాధికారి), శ్రీమతులు యం. తులసీరత్నం, వి. శేషరత్నం, వి. కాంతిమ్మ, వి. నాగరత్నం, యం. సరస్వతి, వి. వెంకటమ్మ (సభ్యురాండ్రు) ప్రాతిపదిక విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు శ్రీ శేషావతారం, గ్రామ వైద్యుడు శ్రీ వి. వి. యం. శేషరావు, గ్రామసేవకుడు, శ్రీ సత్యనారాయణరెడ్డి ఉపన్యసించారు. స్వ. వి.

అభ్యుదయ వైద్య సమ్మేళన కార్యవర్గం

ఉండ్రాజవరం, ఆగస్టు 6: ఉండ్రాజవరం అభ్యుదయ వైద్యసమ్మేళనం-సంఘములు శ్రమం వారు ఇటీవల సమావేశమై 1958-59 సంవత్సరానికి ఎన్నికలు జరుపుకున్నారు. అధ్యక్షులు-ఆముదాలపల్లి శ్రీనివాస్. ఉపాధ్యక్షులు-పాట్లా చెరువు సూర్యనారాయణరావు. కార్యదర్శి-పుల్లాభట్ల వెంకటరామకృష్ణమూర్తి. సహాయ కార్యదర్శి-రాపర్తి సూర్యప్రకాశరావు. సభ్యులు-కొప్పిసెడి లక్ష్మణరావు, నండూరి రామారావు, పేరూరి విరభద్రరావు, బుట్టుకవకరాజు, జలదాని గణపతిరావు, వెదురువాడ కామాక్షమ్మగారలు.

సర్వసభి సభ్యులు: పై కార్యవర్గ సభ్యులతో సహా యీరిగువ వారు: శ్రీ గమిడి వెంకటేశ్వర్లు, కోదూరి గోపాలకృష్ణశర్మ, షేక్ మీర్జా ఆలీసాహెబు, కొప్పిసెడి రంగయ్య, చేబోలు సూర్యనారాయణమూర్తి, నుదురుమాటు సత్యనారాయణగారలు.

ఆధ్యాత్మిక సాధనసమావేశాలు

గుంటూరు, ఆగస్టు 9: శ్రీ సీతారామ సంకీర్తన సంఘం అధ్యర్యాన 23వ తేదీ నుంచి, 25 తేదీవరకు, విజయవాడ సమీపంలోని సీతానగరంకొండపై ఉన్న విరాంజ నేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక సాధన సమావేశాలు జరుగుతాయని సంఘం కార్యదర్శి ప్రకటించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షలు

అకడమిక్ కౌన్సిల్ నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 9: 1959 మార్చి, సెప్టెంబరులలో ఇంటర్ పరీక్షలను నిర్వహించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ నేటి సమావేశంలో నిర్ణయించింది. విద్యా యోగ్యతలతో నిమిత్తం లేకుండా, విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులుగా ఇదివరకు పనిచేసిన వారిని కళాశాలల ప్రధానాధ్యాపకులుగా నియమించాలనే ప్రతిపాదనను అకడమిక్ కౌన్సిల్ తోసేసింది. ఇప్పటి పరిస్థితినే ఇకముందుకూడా కొనసాగించాలని నిర్ణయించారు. విశ్వవిద్యాలయం నిబంధనావళి సవరణ వ్యవహారం శాసన సభి పరిశీలనలో ఉన్నందున అకడమిక్ కౌన్సిల్ నుంచి విశ్వవిద్యాలయం కౌన్సిల్‌కు జరగవలసిన ఎన్నికలను వాయిదా వేశారు.

ప్రాథమికోపాధ్యాయుల విజ్ఞప్తి

కోటిపల్లి, ఆగస్టు 8: తూర్పుగోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ వి సృతిమహా సభి 2, 3 తేదీలలో శ్రీ పెండావారిపాలెంలో శ్రీ దువ్వూరి జాజికిరామసోమయాజులు అధ్యక్షతన జరిగింది. శ్రీ కంచిశాంభు గున్నేశ్వరావు సభిని ప్రారంభించారు. యూనియన్ అధ్యక్షులు శ్రీ కొరిపెల్ల వీరన్నచౌదరీ యూనియన్ చేసినకృషిని వివరించారు. కార్యదర్శి ఆయ్యగారి వెంకట్రావుగారు నివేదిక చదివారు. ఈ మహాసభిలో ఉపాధ్యాయ లందరికి భీమా, ప్రావిడెంటుఫండు, పింఛను సౌకర్యాలు కలిగించవలసినదిగాను, ఉపాధ్యాయులబిడ్డలకు స్కూలు ఫీసులవరకు ఉచిత విద్యా సౌకర్యాలు కలుగజేయవలసినదిగాను కోరుతూ తీర్మానాలు ఆమోదించారు. ఉపాధ్యాయులందరికీ వేతనాలలో రు 5 పెంచినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును అభినందించారు. నూతన పిలబస్ సౌకర్యానిని తేయాడు చేసి ప్రభుత్వామోదమునకు పంపేందుకు 5 గురు సభ్యులతో గల ఒక ఉపసంఘాన్ని నియమించారు. నూతన సంవత్సరానికి ఈక్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీ కొరిపెల్ల వీరన్నచౌదరి - అధ్యక్షులు, శ్రీ కె. కామరాజు - ఉపాధ్యక్షులు, శ్రీ అయ్యగారి వెంకట్రావు - కార్యదర్శి. శ్రీ యమ్. వి. కృష్ణయ్య - సహాయ కార్యదర్శి శ్రీ యస్. భానుమూర్తి సహాయ కార్యదర్శి, ప్రతినిధులకు శ్రీ పైండా ఉచిత భోజన సౌకర్యములు కలిగించారు.

శ్రీమద్దూరి సుబ్బారెడ్డికి సన్మానం

నంద్యాల, ఆగస్టు 7: ఎరువసభి సభ్యుడుగా ఎన్నికైన శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిని గౌరవించే నిమిత్తం పట్టణ యువజన కాంగ్రెసు, విద్యార్థి కాంగ్రెసు అధ్యర్యాన 5వ తేదీన సన్మాన సభ ఏర్పాటయింది. సభకు పూర్వం శ్రీ సుబ్బారెడ్డి కౌలులో ఊరేగిస్తూ, సభా వేదిక వద్దకు తీసుకుని వచ్చారు.

పురపాలక సంఘాధ్యక్షుడు ఆత్మకూరు నాగభూషణంశెట్టి సభకు అధ్యక్షత వహించారు. యువజన కాంగ్రెసు తరఫున శ్రీ గోపిరెడ్డి రంగారెడ్డి శ్రీసుబ్బారెడ్డికి సన్మానపత్రం సమర్పించారు తుపట్టణంలోకళాశాలఏర్పాటుకు శ్రీ ఈపూరి శేషయ్య రు. 2లక్షలువిరాళం ఇచ్చారనీ, శ్రీ సుబ్బారెడి కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా తగిన సహాయాలను, సిద్ధేశ్వరంప్రాజెక్టువిర్మాణం, నంద్యాల నుండి కడప వరకు వేయవలకల్పించిన రైలు మార్గం త్వరలో ప్రారంభమయ్యేటట్లు చూడాలనీ సన్మాన పత్రములో కోరారు. కళాశాలను నెలకొల్పవలసిన అవసరాన్ని గూర్చి శ్రీయుతులు గడ్డం సుబ్రహ్మణ్యశర్మ నివర్తి వెంకటసుబ్బయ్య తాళ్ళూరి వెంకయ్య కౌదర్ బాబ్, నరశింగరావు, సుందం వెంకటరెడ్డి, పసుపుల సుబ్బరాయుడు, కూడా ప్రసంగించారు.

శ్రీ సుబ్బారెడ్డి తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞతి వెల్లడిస్తూ ఇలా అన్నారు: "యువజన కాంగ్రెసు పేర్కొన్నట్టు నంద్యాలకు కళాశాల చాలా అవసరం. అందువల్ల మీ కోరికను తీర్చేందుకు ముఖ్యమంత్రి సహాయం చేస్తారని ఆశిస్తున్నాను. ఒక వ్యక్తి రు. 2లక్షలు కళాశాలకు విరాళం ఇవ్వటం పంతోషింప దగిన విషయం. అదే విధంగా ధనికులంతా ఇంకారు. రేలక్షలు విరాళాలు ఇస్తే కళాశాలను వెంటనే ప్రారంభించ వచ్చు. కావున రేపటి నుంచే ఈ కార్యక్రమానికి పూనుకోవాలని పురజనులకు నా మనవి. నేను కూడ నా శక్తికొలదీ మీకు సహాయం చేస్తాను. సన్మాన పత్రములో 'సిద్ధేశ్వరం' ప్రాజెక్టును గురించియు ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు ప్రజలు ఆశించినంతకు ఉపయోగకరమైనది కోదని శ్రీశైలమువద్ద పాతాళగంగ ద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే ప్రాజెక్టును నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది."

ఘాతిగా పాఠశాల బాలబాలికలు నృత్యం ప్రదర్శించారు. శ్రీ గడ్డం సుబ్రహ్మణ్యశర్మ వందన సమర్పణం చేశారు.

బ్రాహ్మణ క్రాక మాధ్యమిక పాఠశాల

శ్రీ వి. సి. సుబ్బారెడ్డిచే ప్రారంభోత్సవం

కావలి, ఆగస్టు 8: ఈ సమీపంలోని బ్రాహ్మణ్ క్రాకలో గ్రామస్థులు విరాళాలు సేకరించి నెలకొల్పబడిన మాధ్యమిక పాఠశాలకు శాసన సభ్యుడు శ్రీ వి. సి. సుబ్బారెడ్డి 6 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు.

జిల్లాబోర్డు ప్రత్యేకాధికారి శ్రీ వి. శ్రీనివాసాచారి సభకు అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీయుతులు నారాయణమూర్తి (డిప్టీ కలెక్టరు) జి. సుబ్బరామయ్య (తివాసిల్ దారు) టి. యల్. నారాయణరావు, సి. రామస్వామిరావు (కావలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు), ఎం. హనుమంతరావు మొదలైన ఉద్యోగులు పరిసర గ్రామాల ప్రజలు సభకు హాజరైనారు.

ప్రార్థనానంతరం పాఠశాల పాలక సంఘం తరఫున శ్రీ కేసరి వేంకటరామయ్య స్వాగత పద్యాలు, శ్రీయుతులు కొరిశిపాటి వెంకోరెడ్డి, కేసరి సుందరరామశర్మ ప్రశంసా పద్యాలు చదివారు. గ్రామస్థుల పక్షమున పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వంటేరు వరదారెడ్డి కలెక్టరుకు వినతిపత్రం సమర్పిస్తూ, గ్రామంలోని పెద్దలు తమిళీచేసి మరమ్మత్తు చేయించవలసినదిగా కోరినారు.

వైద్య సహాయము బొత్తుగా లేకుండుట, ఆయుర్వేద ఆసుపత్రిని మంజూరు చేయించవలసినదిగా అర్థించారు. పాఠశాలను నెలకొల్పినందుకు ప్రభుత్వమునకు, జిల్లాబోర్డు ప్రత్యేకాధికారికి కృతజ్ఞతి వెల్లడించారు.

సభాధ్యక్షుడు గ్రామస్థుల కార్యదీక్షను ప్రశంసించి, ఈ పాఠశాల త్వరలో ఉన్నత పాఠశాల కావాలని ఆశీర్వదించారు.

శ్రీ వి. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, 6000 జనాభా గలిగిన ఈ గ్రామంలో కనీసం మాధ్యమిక పాఠశాల అయినా లేనికొరత తిరివందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు. గ్రామస్థులు పాఠశాల విషయంలో అభిప్రాయభేదాలను విడనాడి ఏకోన్ముఖంగా పనిచేసినందుకు అభినందించారు. రాష్ట్రప్రభుత్వ పాడుపు ఉద్యమానికి తోడ్పడవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ లక్ష్మీనరసారెడ్డి పాఠశాల పాలకమండలి జరిపిన నిర్వహణను కృషిని శ్లాఘించి, పాఠశాలను ఆశీర్వదించారు. పాలకమండలి కార్యదర్శి శ్రీ కేసరి వేంకటరామయ్య వందన సమర్పణ చేస్తూ, పాఠశాలకు శ్రీ విద్యారణ్య స్వామిపేరు పెట్టవలసిందని సూచించారు. వేదభాష్య కర్తయగు మాధవ విద్యారణ్యులు ఈ గ్రామంలో భాగస్వామిగా నుండెనను శాసనప్రమాణాన్ని పేర్కొన్నారు. శ్రీ వి. వరదారెడ్డిగారు అతిథులకు, అధికారులకు, ప్రదర్శనాతిలకు వందనము లర్పించారు.

భారత సంస్కృతి ఆరవ వార్షిక సభలు

రాజమండ్రి, ఆగస్టు 8: శ్రీ రంపశంకరశాస్త్రి అధ్యర్యాన ఈ పట్టణంలో దసరాపండుగలలో భారతి సంస్కృతి ఆరవ వార్షికసభలు ఏర్పాటవుతాయి.

సాహిత్యం, సంగీతం, నృత్యం, కవిత్వం, చిత్రలేఖనం, నాటకాభినయం, శాస్త్రార్థ నిర్వచనం మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తారు. తెలుగుజిల్లాలలోని వివిధప్రాంతాలకు చెందిన పండితులు, కవులు-కళాకారులు ఈ కార్యక్రమాలలోపాల్గొని, సభలను జయప్రదం చేయవలసినదిగా శ్రీ శంకరశాస్త్రి విజ్ఞప్తి చేస్తున్నారు. (స్వ. వి.)

అవనిగడ్డలో అభివృద్ధి కేంద్ర కార్యాలయం

అవనిగడ్డ, ఆగస్టు 4: నాగాయలంకలో ఉన్న ప్రాంతీయ అభివృద్ధి కేంద్ర కార్యాలయాన్ని 1 వ తేదీన అవనిగడ్డ ఉన్నత పాఠశాల పాతభవనంలోకి మార్చారు.

నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన పెద్దలను ఆహ్వానిస్తూ, అభివృద్ధికేంద్రం అధికారి శ్రీ జగన్నాథరావు తాము నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజలు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ, అధికారులు వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియచేయుటలో శ్రద్ధ వహించాలనీ, వివ

వ్యవసాయదేశం అయికూడా ఆహారం దిగుమతి సిగ్గుచేటు

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ హెచ్చరిక

కోయంబత్తూరు, ఆగస్టు 10: భారతదేశం ప్రధానంగా వ్యావసాయక దేశం అయివుండీగూడా ఇతర దేశాల నుంచి ఆహారధాన్యాలను తెప్పించుకుంటేనేగాని, బ్రతకలేనంత దుర్భరస్థితిలో పడివుండటం సిగ్గుచేటుగా వున్నదని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడు ప్రథమ ప్రాంతీయ పోస్టుగ్రాడ్యుయేటు వ్యావసాయక పరిశోధన పరిషత్తును ప్రారంభిస్తూ మిక్కుటమైన విచారాన్ని వ్యక్తంచేశారు.

ఆయన ఇంకా ఈలా అన్నారు. మనదేశంలో ప్రధాన పరిశ్రమ ఈ వ్యవసాయం. ముందుకాలంలో గూడా అది అట్లా ప్రధానమైందిగానే వుంటుంది. దేశంలో అధికసంఖ్యాకులకు ఈ వ్యవసాయం జీవనభృతిని కల్పిస్తోంది. ఇంతకంటే ధనాన్ని సంపత్తిని సృష్టించే పరిశ్రమదేశంలో ఇంకొకటి లేదు. వ్యవసాయం చేసేందుకు నేలలు తక్కువాఅంటే, అటువంటి లెడుద మనదేశానికి ఎంతమాత్రంలేదు. రైతులకు అనుభవం తక్కువాఅంటే, అదీ కన్పించదు. లక్షలకొలది జనం ఈ వృత్తిలో వున్నవాళ్ళు వున్నారు. కొన్ని కోటాబులుగా పెరిగిన అనుభవం వారిలో నిండివుంది. అయినా, మనం ఇతర దేశాల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోక తప్పడంలేదు. ఇది దురదృష్టం. మనం ఒకరికి పెట్టులేకపోయినామనల్ని మనం పోషించుగల స్థితిలోకి రాగలంగులకు ఎంతత్వరపడితే అంత మంచిది.”

రాష్ట్రపతి ఆగమనం

ఈ పరిషత్తుకు ప్రారంభోత్సవం చెయ్యడానికి, పరిషత్తు భవనాలకు శంకుస్థాపన చెయ్యడానికి రాష్ట్రపతి తిరుచ్చినుంచి వచ్చారు. ఆయనతో మద్రాసుగవర్నరు శ్రీ షెఫీ, ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, ఆంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ భక్తవత్సలం, ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంలుగూడా వచ్చారు. స్టేషను నగరనుంచి కొండలో రాష్ట్రపతి ప్రభృతులు పరిషత్తు వున్నచోటికి బయలు దేరివెళ్ళారు. దారిపొడుగునా జనం జయ జయ ధ్వానాలుచేస్తూ నిలబడ్డారు. పరిషత్తు ఆవరణంలో ఈ అవసరాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన వేదిక నిర్మించబడింది. గవర్నరీ శ్రీ షేఫీ, రాష్ట్రపతిని, ఆ వేదికమీదకు తీసుకుపోయారు. వేదిక చుట్టూ పందిరి వేశారు. పందిరిలో పళ్ళతోరణాలుతయారుచేసి కట్టారు. ఇక్కడ కొన్ని అపరూపమైన పళ్ళనుగూడా ప్రదర్శించారు. రాష్ట్రపతి వాటిని చూడానికినికి ఉత్సహించారు. పరిశోధన పరిషత్తును విద్యుద్దీపాలతో అలంకరించారు.

పరిషత్తును గురించి

ఈ పరిషత్తును 82 లక్షల రూపాయలు పెట్టి నిర్మిస్తున్నారు. మద్రాసు, మైసూరు, ఆంధ్ర, కేరళ రాష్ట్రాలవారికి ఇక్కడ ఉన్నతి విద్యాభ్యాసకౌకర్యాలు, పరిశోధనకేంద్రాలు కల్పించబడతాయి. రాష్ట్రపతికి స్వాగతం ఇస్తూ మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం ఈ పరిషత్తును గురించి ఇట్లామాట్లాడారు: “ఇప్పటికి 25 సంవత్సరాలుగా కోయంబత్తూరు వ్యవసాయ పరిశోధన పరిషత్తు ఎంతో చక్కని పని చేస్తోంది. ఈ సంగతిని అంతా గుర్తించారు. అందువల్ల ఈ ప్రాంతీయ పరిషత్తును ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో ఉచితంగా వుంది. (అమెరికావారి సహాయంతో భారత ప్రభుత్వం ఈ ప్రాంతీయ పరిషత్తులను ఏర్పాటు చేస్తోంది. ఇట్లా నాల్గింటిని ఏర్పాటు చేస్తుంది. అందులో ఇది మొదటిది.) అమెరికా, భారతదేశాల నిపుణులు గూడా కోయంబత్తూరులో ఈ ప్రాంతీయ పరిషత్తును పెట్టడం బాగుంటుందన్నారు. భారతప్రభుత్వం వారు వారి మాటలను ఆలకించి, ఒప్పుకున్నారు. ఈ పరిషత్తుకు అయ్యేఖర్చుల్లో మొదటి సంవత్సరం ఖర్చులను మద్రాసు ప్రభుత్వం భరించడానికి ఒప్పుకుంది. ఈ పరిషత్తులో చేర్చుకునే విద్యార్థులలో 100 కి పగమంది ఇతరరాష్ట్రాలవారై వుండాలని కేంద్రం ఒకపరతు పెట్టింది. ఆ పరతుకుగూడా మద్రాసుప్రభుత్వం ఒప్పుకుంది.

ప్రధానిసందేశం

ఈ పరిషత్తు ప్రారంభోత్సవం జయప్రదం కావాలనికోరుతూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌లు సందేశాలు పంపించారు. ప్రధానమంత్రి తమసందేశంలో ఈలా అన్నారు: “మనదేశంలో ఎన్నోపనులు సాగుతున్నాయి. అయినా అందులో ఏదీగూడా వ్యవసాయాభివృద్ధి అంత ముఖ్యమైంది కాదు. వ్యవసాయంలో శిక్షణఇచ్చేందుకు, పరిశోధనలు చేసేందుకు పరిషత్తులు వుండవలసిందేకాని, క్రియారంగాన్ని విస్మరించి ఇవి పనిచేసే, వాటివల్ల ఆశించేలాభంవుండదు. అందువల్ల వ్యవసాయం యొక్కదైనందిన సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈపరిశోధనలు ఈశిక్షణలు సాగాలి. లేకపోతే ప్రమాదం సంభవిస్తుంది. పోతే, ఇప్పుడు ఈ పరిషత్తును రాష్ట్రపతి ప్రారంభం చేస్తున్నారంటేనే, దాని ప్రాముఖ్యం విశదం అవుతోంది. దాన్ని గూర్చి నేను వేరే చెప్పనవసరంలేదు.

మద్రాసు గొప్పతనం

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ తమ సందేశంలో “విద్య, పరిశోధనవంటి విషయాలలో” మద్రాసురాష్ట్రంయొక్క గొప్పతనాన్నిగూర్చి ఉద్ఘాటించారు. అభ్యుదయ కార్యక్రమాలపాలలో మద్రాసు ఎప్పుడూ ముందంజవేస్తూ వున్నదనీ, అందువల్ల ఇప్పుడు ఈ పరిషత్తు మద్రాసురాష్ట్రంలో స్థాపితం కావడం ఎంతో ఉచితంగా వున్నదని గూడా ఆయన అన్నారు. ఈ పరిషత్తు భావపరిణతి కలిగిన భాలను గూర్చి వ్రాస్తూ, ఇంతవరకు వ్యవసాయంలో ఉన్నతి విద్యాభ్యసనం చెయ్యాలంటే విదేశాలకు పోయివుండవలసివచ్చేదని, ఇప్పుడు ఆ కొరత తీరుతోందని, అంతేగాక ఈ పరిషత్తు మూలంగా దక్షిణాది రాష్ట్రాల మధ్య విజ్ఞాన వ్యాపంగాది విషయాలలో పరస్పర సహకారభావం ఏర్పాటయ్యే అవకాశం గూడా కల్గుతున్నదని అన్నారు. ఉపరాష్ట్రపతి తమ సందేశంలో వ్యవసాయాభివృద్ధిని గురించి, స్వయంపోషకత్వాన్ని సాధించవలసి వున్న అవసరాన్నిగూర్చి ప్రస్తావించి “ఇంకా ఇతరదేశాలనుంచి ఆహారధాన్యాలను తెప్పించుకుంటూ వుండటం శోచనీయం” అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగం

ఈ పరిషత్తును ప్రారంభిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఇట్లా అన్నారు: “వ్యవసాయం అభివృద్ధికి, దేశంలో ఏమిచేసినా మంచిదే, మన రైతులుగూడా చాలా మంచివాళ్ళు. రైతులు పాతిపద్ధతులకు అంటిపెట్టుకొని వుంటారన్నమాట ఒకటి వుంది గాని, అది నిజంకాదు. నా అనుభవంలో నేను చాలామంది రైతులను చూచాను. మా బీహారులో చెరుకు పంటకు, కొత్తరకం వారులు వచ్చేవరికి, రైతులంతా ఆ వారుకు ఎగబాకారు. ఏడు సంవత్సరాలలో మా రాష్ట్రం అంతటా కొత్త పద్ధతిని చెరుకు వ్యవసాయాన్ని అంతా అవలంబించేశారు. చెరుకు విషయంలో పరిశోధనలు, మొదలైనవి బాగా నే సాగాయి. కాని తక్కిన పంటలను గురించి గూడా అట్లా జరిగాయనడానికి ధైర్యం చాలకుండావుంది. చెరుకు పంటలో వున్నంత అభివృద్ధి తక్కిన పంటల విషయంలో వుందనడానికి గూడా వీలులేకుండా వుంది. ఈ విషయాన్ని వ్యవసాయ పరిశోధకులు దృష్టిలో పెట్టుకోవాలి.

పంటలు పెరగాలి

“దేశంలో ప్రతి ఎకరంలోను దిగుబడి ఎక్కువఅయ్యేటట్లు చూడాలి. ఒక రైతుకు 5 ఎకరాలపొలం వుండవచ్చు; ఇంకొకరికి ఎకరమే వుండవచ్చు. మరి ఒకరికిఅంటే వుండవచ్చు. మొత్తంమీద అంతా తమతమ పొలాల్లో పంటను అధికం చెయ్యాలి. అట్లా పంటలను అధికం చేసేదేగాని దేశం యొక్క ఆహారసమస్య తీరదు. మనదేశంలో లక్షలకొద్ది రైతాంగం వుంది. పెద్ద రైతులు అట్టేమంది లేరు. చిల్లర వ్యవసాయదార్లు ఎక్కువ. వీరితో వ్యవహారం చెయ్యడం తేలికపనికాదు. వారి అవసరాలు ఏమిటో మనం జాగ్రత్తగా తెలుసుకోవాలి. ఆ అవసరాలను తీర్చాలి. రైతుల్లో ఒక్క పావుకోరైతును గురించి ఆలోచించినంత మాత్రంచేత వ్యవహారం తేలదు. పేద రైతునుగూర్చి గూడా ఆలోచించాలి. అప్పుడే మనం చేసేపరిశోధనలు సఫలం అవుతాయి.

పశుసంపదను గురించి ప్రస్తక్తి

రాష్ట్రపతి ఈసందర్భంలో దేశం పశుసంపదనుగూర్చి గూడా రెండుమాటలు చెప్పారు. మన వ్యవసాయం అంతా పశువులమీద ఆధారపడివున్నదాని, అందువల పశువులను గూర్చి శ్రద్ధవహించడం మెచ్చుకోదగిన విషయం అని చెప్పారు. “ఇంకా చాలా కాలం మన వ్యవసాయం ఎద్దులతోను, దున్నపోతులతోను, సాగవలసివుంది వీటిని బాగాచూస్తేనేగాని, వ్యవసాయాన్ని బాగా చూచుకొన్నట్లు కాదు” అన్నారు.

విద్యుత్సారసరోధానికి తుక్కుమైకా వినియోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: కేంద్ర గాజు, సంధికార పరిశ్రమ పరిశోధనా సంస్థవారు విద్యుత్సారసరోధానికి తుక్కుమైకాను వినియోగించే పద్ధతి నొకదానిని కనిపెట్టారు. ఈ పద్ధతిని అవలంబించడంవల్ల ఏటా 20 లక్షల రూపాయల విదేశీద్రవ్యం ఆదా అవుతుంది.

ప్రస్తుతం భారతదేశంలోని గనులలో ఉత్పత్తిఅయే అభ్రకంలో నూటికి 90 వంతులు వృథాఅవుతోంది. అదగా 50 వేల టన్నుల మైకా వృథాఅవుతోంది. ఇకనుంచి యీ తుక్కుమైకానంతను సద్వినియోగం చేసుకోవచ్చును. ఫ్యాక్టరీలలోను, బాయిలర్లలోను, న్యూడియోలలోను వినియోగం నిమిత్తం ఇండియా ప్రస్తుతం ఏటా 20 లక్షల రూపాయలు ఖరీదు చేసే వెర్మిక్యులైట్‌ను దిగుమతి చేసుకుంటోంది.

ఈ కొత్తపద్ధతిని అనుసరించి అభ్రకం ఇటుకలను తయారుచేసేనిమిత్తం రాజస్థాన్‌లో ఇటీవల ఒక ఫ్యాక్టరీ ఏర్పాటుచేశారు. ఈ ఫ్యాక్టరీలో ప్రస్తుతం రోజుకు 2500 అభ్రకం ఇటుకలు తయారు అవుతున్నాయి. ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఒకవేడాదిలో రెట్టింపు అౌతుంది.

బొంబాయిజవుళ్ళమిల్లులో ఘోర అగ్నిప్రమాదం

నూలుతీసేయంత్రశాలయావత్తూ దగ్ధం: లక్షల ఆస్తినష్టం

బొంబాయి, ఆగస్టు 10: నేటి ఉదయం, ఉత్తర బొంబాయిలోని పారిశ్రామిక ప్రాంతంలో, సెవ్రీ అనేచోట, ఒక జవుళిమిల్లులో పెద్ద అగ్నిప్రమాదం సంభవించి, లక్షలాది రూపాయల విలువగల నూలు యంత్రశాల యావత్తూ దగ్ధమైపోయింది.

ఈమంటలనుఆర్పి వేయటానికి నగరంలోకి అగ్నిమాపక యంత్రాలన్నిటినీ పిలిపించవలసి వచ్చింది. ఇటీవల యింతి దారుణమైన అగ్నిప్రమాదాన్ని చూచి ఉండలేదని యీ ఉద్యోగులు చెప్పారు.

25 ఇంజన్లు, 200 మంది అగ్నిమాపక దళ ఉద్యోగులు, యింకా అనేకమంది హోంగార్డులు పారిశుద్ధ్యపు శాఖవారు, రేవు కార్మికులు, మంటలను ఆర్పటానికి సాయంత్రం 6 గంటవరకు నిరతమై పోయారు. ఎలాగైనేం పీరంతా కలిసి నేతి యంత్రశాలను కాపాడగలిగారు.

నిప్పును ఆర్పటంలో 10 మంది సెగతగిలి పడిపోయారు.

ప్రమాదం ఎట్లా సంభవించిందో తెలియలేదు.

ఈ మంటలను మొట్టమొదటిసారిగా ఈమిల్లులో పనిచేసే మూడవ విడత పని వారు చూచారు. ఈభవనం క్రింది భాగం నుంచి పొగరావటం వీరికంటబడ్డది. ఏదో కొద్దిపాటి మంటేవని ముందు అనుకున్నారు. రెండు అగ్నిమాపకయంత్రాలు వచ్చి నీరుచిమ్మటం ఆరంభించాయి. మంటలు తిగ్గుముఖానికి రాకుండా యింకా అంతకంతికు, విజృంభించటం మొదలయ్యేసరికి యింకా కొన్ని యంత్రాలను, మనుష్యులనూ పిలిపించారు. పదకొండు గంటలకల్లా మంటలు బ్రహ్మాండంగా చెలరేగి చుట్టుపెట్టటం సాగించాయి. నూలుతీసే యంత్రాలు, ఆ చుట్టూ ఉన్న దూది మొత్తం మసిమసి అయిపోయాయి.

ఇక అప్పుడు చేసేదిలేక నగరంలోని అగ్నిమాపకయంత్రాలను అన్నిటినీ రప్పించారు. ఇదొక డివ్యూటీకమీషనర్లు అధ్వర్యంలో దాదాపు 125 మంది పోలీసులు, తదితర ఉద్యోగులు మంటలను ఆర్పటంలోను జనాన్ని అదుపుచేయటంలోను కృషిచేశారు. రెండుగంటలయ్యేసరికి మంటల ఉద్ధృతం కొంతతగింది. అరుగంటలకల్లా పూర్తిగా ఆరిపోయింది.

భారత దేశంలో స్త్రీ విద్యాభివృద్ధి

ప్రశ్నావళికి జవాబులు పంపే గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 9: ప్రజలవద్దనుంచీ, ప్రముఖవిద్యావేత్తలువద్దనుంచీ, సాంఘిక కార్యకర్తలవద్దనుంచీ, వివిధ సంస్థలవద్దనుంచీ వచ్చిన అభ్యర్థనలను పురస్కరించుకుని జాతీయ స్త్రీవిద్యా సంఘం తాను జారీచేసిన ప్రశ్నావళికి జవాబులు పంపేందుకు గడువును 1958 జూలై 31 నుంచి 1958 ఆగస్టు 31 వరకూ పొడిగించింది.

ఈ సంఘపుకృషిపట్ల దేశవ్యాప్తంగా శ్రద్ధాసక్తులు పెంపొందుతున్నాయి. ఇంతవరకూ యీ సంఘం జారీచేసిన ప్రశ్నావళికి వివిధసంస్థలవద్దనుంచీ, ప్రముఖులవద్దనుంచీ దాదాపు వెయ్యి జవాబులు వచ్చాయి. వాటికి తోడు అనేక విజ్ఞాపన పత్రాలుకూడా యీ సంఘానికి చేరాయి. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులూ, ప్రముఖవిద్యావేత్తలూ సాంఘిక రాజకీయరంగాలలో పని చేస్తున్న కార్యకర్తలూ, స్వచ్ఛంద సంస్థలూ, విద్యారంగంలో కృషిచేస్తున్న ఇతరసంస్థలుకూడా యీ ప్రశ్నావళికి జవాబులు పంపాయి.

ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, బొంబాయి, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, రాష్ట్రాల ప్రభుత్వాలూ, త్రిపురా, మణిపూర్ కేంద్రపాలకసంస్థలూ యీ సంఘానికి ప్రత్యేకంగా విజ్ఞాపన పత్రాలను పంపాయి. మిగిలిన రాష్ట్రప్రభుత్వాలుకూడా యీ సంఘానికి తమ విజ్ఞాపనపత్రాలనుగూడ అందచేస్తారని ఆశిస్తున్నారు. ఈ సంఘం స్త్రీవిద్యావ్యాప్తికి సంబంధించిన వివిధ సమస్యలనుగురించి అమూల్యమైన సమాచారాన్ని సేకరించింది.

ఆలోచనలు, ఆచరణలలో నూతనపద్ధతి

గాంధేయ జీవిత విధాన విశిష్టత: శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఉద్బోధ

ఎర్నాకులం, ఆగస్టు 10: “గాంధేయ జీవిత విధానం ప్రపంచంలో ఆలోచనా రీతులకూ, ఆచరణ మార్గాలకూ నిశ్చయంగా ఒక నూతనపద్ధతిని చూపింది. దురదృష్టవశాత్తూ యావత్ప్రపంచమూ, భారతదేశం సహా, నేడొక నైతిక క్లిష్ట దశలో వున్నది. దేశం వెలుపలా, లోపలా దీని ప్రభావం ప్రజల మానసాలను కలచివేసేదిగా వున్నది.”

“కనుక నిరంతర ప్రచారంద్వారా గాంధేయ ఆలోచనా రీతిని సజీవంగా వుంచేందుకు ఎడతెగని కృషిఎంతో అవసరం” అని కేరళ రాజ్యపాలకుడు శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఉద్బోధించారు.

గాంధి విచార పరిషత్తు ఎర్నాకులం కేంద్రం వారు గాంధేయ అభ్యసన తరగతులను నిర్వహిస్తున్నారు. శ్రీ రామకృష్ణరావు నేడు వాటిని ప్రారంభిస్తూ ఇంకా ఇట్లా అన్నారు. ప్రపంచంలో ఆలోచనలు. ఆచరణలూ ఏకరీతిని వుంటే ఈనాడు చుట్టూ మనకు కనిపించే వైమనస్యమూ, సంఘర్షణా వుండేవి కావు. గాంధీజీ ప్రధానంగా చెప్పింది ఆలోచనలకూ, ఆచరణలకూ తేడాబాటుకూడదనీ, ఈ రెండింటిలోనూ అహింసా, సత్యం అవలంబించాలనే. అదే గాంధేయజీవిత విధానం. అదే ఆచరణీయ జీవిత విధానము. కనుక దీనికి మూలమైన దానిని అందరూ అవగాహన చేసుకోవాలి. గాంధేయ జీవిత విధానం గురించి, ఆయన ప్రవచనాల గురించి తెలుసుకోవటంతోటే చాలా మంది తృప్తిపడుతున్నారు. కాని ఆ ఆశయాలకోసం తీవ్రంగా కృషి చేయటం లేదు. ఆలోచనలలో, ఆచరణలో ఈ విధమైన వేరుబాటునే గాంధీజీ ఎన్నడూ ఆమోదించలేదు.

దేశపురోభివృద్ధి, సౌభాగ్యముల బాధ్యతి వహించవలసినవారు. యువతరానికి చెందినవారు. కాబట్టి వారికి గాంధీయ జీవితవిధానం గురించి సమగ్ర పరిజ్ఞానం వుండేది.

ఈ అభ్యసన తరగతులు ముఖ్యంగా విద్యార్థులకు యువకులకు ఉద్దేశించబడినవి. అభ్యాసనకాలం ఒక సంవత్సరం. గాంధితత్వం, గాంధి ఆశయాలు, ఇతరతత్వాలకూ దీనికి గల వ్యత్యాసం మొదలైనవి. ఈ సంవత్సరకాలంలో బోధిస్తారు.

గాంధి విచార పరిషత్తు గాంధి స్మారక నిధికి చెందినసంస్థ. వీరు పుస్తకాలు సాహిత్యం ప్రచురించటం ద్వారా గాంధి ఆశయాల ప్రచారం జరుపుతున్నారు.

బుష్‌కోటు భారత దేశానికి కొత్తకాదు

తంజావూర్, ఆగస్టు 9: సర్వసాధారణంగా యిప్పుడు అందరూ వాడుతున్న బుష్‌కోటు భారతదేశానికి కొత్తది కాదు. మనదేశంలో వెయ్యి సంవత్సరాలకు పూర్వమే యిది వాడుకలో ఉన్నదనటానికి, ఇక్కడి బృహదీశ్వర దేవాలయ శిల్పమే సాక్ష్యం. రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీ ఉదయం, బృహదీశ్వర దేవాలయాన్ని సందర్శించినప్పుడు, పురాతత్వశాఖ ఉద్యోగి వీరికి ఒక చిత్రాన్ని చూపుతూ, బుష్‌కోటు, భారతదేశానికి కొత్తకాదనీ, చోళరాజులకాలంనాటే అది వ్యాపిలో ఉన్నదనీ చెప్పారు. నేటి బుష్‌కోటు లాంటి అంగీనే కొందరు విలుకాండ్రు ధరించి ఉన్నట్లు యీ చిత్రంలో ఉంది.

మదరాసు దేవాదాయ మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం దీనిపై వ్యాఖ్యానిస్తూ, ఆ కళాకారుని దూరదృష్టికి యిది నిదర్శనమన్నారు.

ఏడుగురు సభ్యులతో కూడిన యీ సంఘానికి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ అధ్యక్షురాలు.

ఈ ప్రశ్నావళికి జవాబులను క్రింది చిరునామాకు పంపాలి.

“కార్యదర్శి,
జాతీయ స్త్రీ విద్యాసంఘం,
కేంద్ర విద్యాశాఖ,
భారత ప్రభుత్వం
న్యూఢిల్లీ.

పాకిస్తాన్ ప్రయాణికుని అరెస్టు

కూచ్‌బిహార్, ఆగ 10: పాకిస్తాన్‌కు ప్రయాణమై వెళుతున్న ఒక ప్రయాణికుని సుంకాల అధికారులు నిన్న అరెస్టుచేసి అతనివద్దనుంచి భారతీ కరెన్సీని పట్టుకున్నారు. పాకిస్తాన్ నుండి దిగుతున్న ఒక హిందూ ప్రయాణికుని వద్ద 60 తులాల బంగారు కడీలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

రాష్ట్రపతి భవన్ పహరా పరార్

న్యూఢిల్లీ, ఆగ 10: రాష్ట్రపతి భవనం దగ్గిరవారిలో ఒకరు తుపాకి, గుండ్లతో పహరా పరారయిపోయాడు. నిన్నటి గార్డెన్ పార్టీ సమయం రెండుగంటల వేళ పహరాగా పనిలోవున్న ఆగాంగ్ అనే పోలీసు జవానుపై పోలీసులు అయిదుగుర్ల చట్టం క్రింద నేరం మోపారు.

పామర రంజితం
మనోరమ్యం
వస్త్రాలు



అందమైన ఆశోకా వస్త్రాలు కొనండి. కనుల కింపైన రంగుల పుష్పాలు ముద్రించబడిన ఈ వస్త్రాలు రరించడానికి చాలా సొగసైనవి.

తళతళా మెరుగైన శాన్‌ఫొరైజ్‌డ్ వస్త్రాలు. బుక్ వర్క్‌లకోసం ప్రత్యేకంగా తయారుచేయబడిన వస్త్రాలు: శాన్‌ఫొరైజ్‌డ్ పాప్లిన్లు, షర్టింగ్‌లు; కొత్తరకం లాన్ బట్టలు, దోవతులు కూడా.

దర అతి చౌక. రంగు తరగదని గ్యారంటీ ఇవ్వగలము. ఆశోకా వస్త్రాలు మీకు పూర్తిగా సంతృప్తికరంగా వుండగలవు.

అశోకామిల్స్ లిమిటెడ్,
అహమ్మదాబాద్-2

THE ASOKA MILLS LTD. AHMEDABAD

అమ్మకం ఏజెంట్లు: మెసర్సు అజిత్ భాయ్ జయంతిలాల్ & కంపెనీ, గుడివాడవారివీధి, విజయవాడ. (2) గణేష్ మల్ ప్రతాప్‌మల్ & కంపెనీ, తేరువీధి, బళ్లారి. (3) మెసర్సు మఘుభాయ్ & కంపెనీ, 37, ఎం. జి. రోడ్, సికిందరాబాద్, దక్కన్. (4) అజిత్ భాయ్ జయాదిలాల్ & కంపెనీ, 5, గోడౌన్‌వీధి, మద్రాసు.

మైసూరు ప్రభుత్వము

1958, మైసూరు దసరా ప్రదర్శనం, మైసూరు.

(1958 అక్టోబరు 13 నుండి 1958 నవంబరు 3 వరకు)

* కేంద్రప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వములు పాల్గొనుచున్నవి.
* టెలివిజన్ లాంటి అద్భుత ప్రదర్శనములుండును,
* ప్రతిదినం ఆకర్షణీయమైన వినోదములు.
* పారిశ్రామికులకు, వర్తకులకు తమ సరకుల ప్రదర్శింప అపూర్వ అవకాశము.
* మీ స్టాలును 1958 సెప్టంబరు 1 వ తేదీనగాని అంతకు ముందుగాగాని బుక్కు చేసికొనండి.

వివరములకు: సెక్రటరీ,
మైసూరు దసరా ఎగ్జిబిషన్ కమిటీ, మైసూరు.



గంటల పంచాంగం

విలంబనామ సం॥అధిక శ్రావణబు॥ ద్వాదశి
1958 సం॥ ఆగస్టు 12 మంగళవారం
మం॥ ద్వాదశి 14 44 ఆర్ద్రా 14-58
వర్జ్యం రా 2-39 ల 4-18 కు.
బు॥ త్రియోదశి ఆగస్టు 13 బుధవారం
బు॥ త్రియోదశి 13-24 పున 14-21
వర్జ్యం 21-57 ల 23-28 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు చేయని యెనరించిన
పరవర యుప్రియుడు తన మనంబున తగు జా
నా॥ లను పని సేయుటనిటి
పరాయణము పరమదర్శపథములు కెల్లన్
(మహాభారతము

విలంబనామసం॥అధిక శ్రావణబు॥ ద్వాదశి
మంగళవారం

నంబూద్రిపాద్-నెహ్రూ వాగ్వాదం

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి భారత ప్రధాన మంత్రితో బహిరంగంగా వాగ్వాదాలను సాగించడం అంత హాంధనీయమైన పద్ధతిగాదు. కేరళ రాష్ట్రంలో ఏర్పడిన అసాధారణ పరిస్థితిని గురించి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వెల్లడించిన అభిప్రాయాలు యదార్థ పరిస్థితికి పూర్తిగా విరుద్ధంగా వున్నప్పటికిని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార హోదాలోనే లిఖితపూర్వకంగా ఆక్షేపణను తెలిపియుండవచ్చును. ప్రధాన మంత్రి విమర్శవల్ల రాష్ట్రప్రభుత్వానికి యదార్థంగా అన్యాయం జరిగివుంటే విషయాలను ప్రధాన మంత్రికి వివరించి జరిగిన అన్యాయాన్ని తొలగించుకొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి అవకాశం లేకపోలేదు. శ్రీ నెహ్రూ ఎవరో చెప్పిన మాటలను విని గాని, కేవలం ప్రచారమైన వార్తలనుబట్టి గాని కేరళ పరిస్థితులపై అభిప్రాయాన్ని వెల్లడించలేదు. క్రిందటివారం పత్రికావిలేఖరుల గోష్ఠిలోనే ప్రప్రథమంగా కేరళ పరిస్థితిని గురించి వారి అభిప్రాయాన్ని ప్రకటించారు. విలేఖరు లడిగిన అనేక ప్రశ్నలకు ఎంతో నిగ్రహంతో సమాధానం చెప్పారు. అయినప్పటికిని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటనను విమర్శిస్తూ ఒక దీర్ఘ ప్రకటన చేశారు.

ప్రధానమంత్రి శ్రీనెహ్రూ పంజాబ్ శాసనసభా కాంగ్రెసు పక్ష సమావేశంలో మాట్లాడుతూ కేరళ పరిస్థితులను గురించి తెలిసిన అన్ని విషయాలనూ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించనే లేదని, ఎంతో శ్రద్ధగా విచారణ చేసిన మీదటే ఆ అభిప్రాయాన్ని ప్రకటించినట్లు వెల్లడించారు. ఆ ప్రకటనను "కమ్యూనిస్టులు" విమర్శించినందుకు తమ విచారాన్ని తెలుపుతూ, ఆ ప్రకటనాంశాలు సత్యంగాదని ఋజువు చేయవలసిందిగా కమ్యూనిస్టులకు సూచించారు. దేశంలో ఏ ప్రాంతంలో అయినప్పటికీ ప్రజల ఆస్తి ప్రాణాలకు రక్షణ కల్పించి, వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగం కలగకుండా తగు చర్యలు తీసుకోవలసిన బాధ్యత భారత ప్రధాన మంత్రిది అని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు. కేరళ పరిస్థితులపై ప్రధానమంత్రి వారి ఆందోళనను వ్యక్తం చేయడానికి పూర్వమే, కేంద్ర ప్రభుత్వ బాధ్యతలను గురించి, కర్తవ్యాన్ని గురించి వ్రాసియున్నాము. ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోవున్నప్పటికిని, భారత రాజ్యాంగ శాసనం ప్రసాదించిన ప్రాథమిక పౌరహక్కులు ప్రతి పౌరునికి లభించేటట్లు చూడవలసిన నైతిక బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి వున్నదని సూచించియుంటిమి. కేరళలో పరిస్థితులు రోజురోజుకూ అధ్వాన్నమవుతున్నవి. భారత రాజ్యాంగ శాసనం ప్రకారం రాష్ట్ర మంత్రివర్గాన్ని రద్దుచేసి పరిపాలనను స్వీకరించే అధికారం రాష్ట్రపతికి వున్నప్పటికిని, ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమైన చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకోదలచలేదు. కేరళ ముఖ్యమంత్రి ఈ పరిస్థితిని గ్రహించి ప్రధానమంత్రితో బహిరంగంగా వాగ్వాదాలకు దిగియుండవలసింది గాదు.

కేరళ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టుపక్ష నాయకులు ఒరిస్సా మంత్రివర్గం విషయంలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం అనుసరించిన విధానాన్ని గుర్తుకు తెచ్చుకోవడం మంచిది. రాష్ట్రశాసన సభలోని కొందరిని నిర్బంధించినందుకు, రాజీనామా ఇవ్వవలసిందిగా అధిష్ఠానవర్గం హరేకృష్ణ మెహతాబ్‌ను ఆదేశించింది. ప్రజాస్వామ్య పరిరక్షణకే కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఈ చర్య తీసుకున్నదని "కాంగ్రెసు విరోధులు"కూడా అంగీకరింపకతప్పదు. ఈ సంఘటనను విస్మరించి కమ్యూనిస్టు నాయకులు ప్రధాన మంత్రిని విమర్శించడం శోచనీయం. కమ్యూనిస్టు నాయకులు ఏ విధానాన్ని అనుసరించి నప్పటికిని భారత రాజ్యాంగాన్ని అంగీకరించి ఆ రాజ్యాంగానికి లోబడి రాష్ట్రపరిపాలనను నిర్వహింప ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి ఎక్కువ నిగ్రహంతో వ్యవహరించడం అవసరం.

చేతివృత్తుల అభివృద్ధి

శ్రీమనూబాయిషా ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 9: కాన్స్టిట్యూషన్ హాలులో చేతి తయారీ వస్తువులను భారీఎత్తున ఉత్పత్తిచేయాలని కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ మనూభాయిషా యీవాళ యిక్కడ అఖిల భారత చేతివృత్తుల సంస్థ పర్యవేక్షణ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

కారాజాల, పవాబుల ఆనందంకోసం కాక, సామాన్య మానవుల అవసరాలను దృష్టిలో పెటుకుని చేతి తయారీ వస్తువులను ఇప్పుడు ఉత్పత్తి చేయాలని ఆయన అన్నారు.

ఈ వస్తువులను విక్రయించేందుకు సహకార ప్రాతిపదికపై విక్రయశాలలను నెలకొల్పాలనీ, పుస్కలంగా లభించే ప్రాంతాలనుంచి ముడి పదార్థాలను ఉత్పత్తి కేంద్రాలకు సరఫరా చేయాలనీ శ్రీ షా సూచించారు.

చేతివృత్తుల అభివృద్ధికి చేయదగిన సహాయమంతా ప్రభుత్వం తప్పక చేసుందని మంత్రి హామీ యిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించి మొత్తాలను పెంచవలసిన ఆవశ్యకతనుగురించి ప్రస్తావిస్తూ చేతివృత్తులశాఖను రాష్ట్రాల పారిశ్రామిక శాఖ డైరెక్టరుగానీ, జాయింటు డైరెక్టరుగానీ, లేదా స్పెషల్ ఆఫీసరుగానీ స్వయంగా పర్యవేక్షిస్తూ నిర్వహించాలనీ, అలా ప్రత్యేక శ్రద్ధవహిస్తేనే గాని చేతివృత్తులు అభివృద్ధికావలసనీ శ్రీ షా హెచ్చరించారు.

చేతితయారీ వస్తువుల ఎగుమతులను గురించి ప్రస్తావిస్తూ, సరుకుబాణ్యాగా ఉండి, భారీఎత్తున ఉత్పత్తి చేసేవీ వాటి ఎగుమతులు పెంపొందగలవనీ, వాటి ఎగుమతులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఈ మ్యూజే ఒక సంస్థను నెలకొల్పిందనీ కేంద్రమంత్రి వెల్లడించారు.

అంతకుపూర్వం, అఖిలభారత చేతివృత్తులసంస్థ అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవిఛట్టోపాధ్యాయ ప్రసంగిస్తూ చేతివృత్తుల అభివృద్ధికి కొత్తపథకాలను రూపొందించెటప్పుడు, ఆయా ప్రాంతాలలో ముడిపదార్థాలు లభిస్తాయా, లభించవా, ధర గిట్టుబాటుగా ఉంటుందా, ఉండదా అన్న విషయాలను గురించి యోచించవలసి ఉందనీ, రాష్ట్రాల స్థాయిలో చేతివృత్తులశాఖను నిర్వహిస్తున్న సిబ్బందిని తిరచు బదిలీ చేయరాదనీ అన్నారు.

కారును అడ్డగించటం ఆత్మహత్యాప్రయత్నం!

పంజాబులో ముగ్గురు ప్రజాసోషలిస్టుల అరెస్టు

అంబాలా, ఆగస్టు 10: కారును పోనివ్వకుండా అడ్డం పడుకొన్నవారిని ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నించారని అరెస్టు చేశారు.

ఇది మొన్న శుక్రవారం నాడు యమునా నగరంలో జరిగింది. ఈ నగరం అంబాలా జిల్లాలో ఒక పారిశ్రామిక కేంద్రం.

పంజాబు ముఖ్యమంత్రి అక్కడ ఒక సినిమాహాలుకు ప్రారంభోత్సవం చేయటానికి వెళ్ళారు. ఆ సందర్భంలో కొందరు పౌరులు ఆయనకు అల్పాహారం విందు ఏర్పాటుచేశారు. ఆ విందు ఆహ్వానాన్ని ముఖ్యమంత్రి అంగీకరించినందుకు ప్రజా సోషలిస్టు పక్షం వ్యతిరేక ప్రదర్శనం ఏర్పాటుచేసింది. ఆ గడబిడలో నే ముఖ్యమంత్రి కారు ఎక్కడికి వెడుతూంటే ముగ్గురు ప్రజా సోషలిస్టులు దారికి అడ్డంగా పడుకొన్నారు. కారులో అప్పుడు ముఖ్యమంత్రి లేరు. పోలీసులు ఈ ప్రజా సోషలిస్టులను భారత శిక్షాస్మృతిలోని 309-వ నిబంధన ననుసరించి నిర్బంధంలోకి తీసుకొన్నారు. ఆత్మహత్య చేసుకొనటానికి ప్రయత్నించే వారిని ఈ నిబంధన క్రింద శిక్షిస్తారు.

సినిమాహాలులోకి వెళ్ళుకొని పోయి నందుకు మరో పౌరుడిని కూడా అరెస్టు చేశారు.

సమితి ప్రత్యేక సమావేశం

(1 వ పేజీ తరువాయి)

పర్తిస్తాయని శ్రీ నెహ్రూ చెప్పారు.

యుద్ధప్రమాదం తొలగిన సూచన

క్రిందటి నెలలో ఇరాక్‌లో తిరుగుబాటు జరిగినప్పటినుంచి పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిని ప్రధాని సమీక్షించారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో పరిస్థితి కొంత కుదుట పడినది. కొలదికాలం క్రిందట యుద్ధం సంభవించే ప్రమాదం ఉన్నది. ఇప్పుడు ఆ ప్రమాదం లేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

పశ్చిమాసియానుంచి విదేశాల సైన్యాలను ఉపసంహరించడం ప్రాతిపదికగా సమితి సర్వసభ్య సమావేశంలో చర్చలు ప్రారంభించాలని శ్రీ నెహ్రూ అన్నారు.

విదేశీ ద్రవ్యంకొరతి గురించి, ఆహార సమస్య గురించి, ఇటీవల ఏర్పాటు చేసిన మండల కాంగ్రెసు సంఘాల ద్వారా కాంగ్రెసు సంస్థను బలపరచి బలపేత అవసరంగురించి ప్రధాని ప్రస్తావించారు. ప్రధాని గంటసేపు ప్రసంగించారు.

క్లిష్టమైనపరిస్థితి

విదేశీద్రవ్యం కొరతిమూలంగా క్లిష్టమైన పరిస్థితి ఏర్పడినదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఆహారధాన్యాల దిగుమతులపై దేశం ఆధారపడి ఉన్నది. దానిమూలంగా విదేశీ ద్రవ్యం కొరత ఏర్పడినది. ఆహార ధాన్యాల దిగుమతులు తగ్గించడానికి యాచ్చుకితో కృషి చేయవలసి ఉన్నది. నిజంగా అవసరం లేక పోయినా తమకు ఆహారధాన్యాలు అధికంగా కావాలని కొన్ని రాష్ట్రాలు తహతహలాడు చెబుతున్నవి. ఈ పద్ధతికి స్వస్తి చెప్పడం అవసరం. "ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడితే తప్ప విదేశాలనుంచి ఆహారధాన్యాలు దిగుమతి చేయరాదని" శ్రీ నెహ్రూ చెప్పారు.

దేశంలో ఆహారోత్పత్తి పెంపొందించడానికి భారతప్రభుత్వం పాటిస్తున్న కృషినివివరిస్తూ, ఈ రాబోయే కాలంలో ఒక ఉద్యమం ప్రారంభిం అవుతుందని ప్రధాని చెప్పారు. ఇంతవరకు కొన్ని ప్రభుత్వశాఖల కార్యకలాపాలకు సమన్వయం అంటూ లేకుండా పోయినది. వాటి కార్యక్రమాలను తగువిధంగా సమన్వయ పరచడానికి చర్యలు జరిగినవి.

లక్ష్యాల నిర్ణయం

ఆహారోత్పత్తి పెంపొందించే విషయంలో పాన్యామైతే గ్రామం వారీగా లక్ష్యాలు నిర్ణయించడానికి, విదేశీ ద్రవ్యం ఖర్చు సాధ్యమైనంతవరకు తగ్గించే నిమిత్తం ఆ లక్ష్యాలు సాధించేటట్లు చూడడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశం చిరకాలం విదేశాల బుణాలపై ఆధారపడి ఉండే పరిస్థితి కల్పించరాదని ప్రధాని హెచ్చరించారు. ఈ సందర్భంలో దేశంలోని ఉక్కు కర్మాగారాలలో జరుగుతున్న కృషిని, పంజాబ్‌లోను ఉత్తర ప్రదేశ్‌లోను నూనెకనుగొనడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. ఈ ప్రయత్నాలు సఫలమైతే విదేశీ ద్రవ్యం పరిస్థితి చాలా మెరుగుగా ఉంటుందని, దేశాభివృద్ధికి మార్గం సుకరం అవుతుందని శ్రీ నెహ్రూ చెప్పారు.

మండల సంఘాలు ఏర్పాటు చేయడానికిగల కారణాలను వివరిస్తూ, తన పర్యటనలో కొన్ని ప్రదేశాలలో అవి దక్కటగా పనిచేస్తున్నవని తెలుసుకొన్నట్లు ఆయనవివరించారు. మండల సంఘాలను బలపరచడానికిపార్లమెంటు కాంగ్రెసు సభ్యులు తోడ్పడాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

చీరాలలో 250 ఇండ్ల నిర్మాణం

రాష్ట్రప్రభుత్వం సిఫార్సు

చీరాల, ఆగస్టు 9: ఐ. యల్. టి. డి. సంస్థ సిబ్బంది సహకార పారిశ్రామిక గృహ నిర్మాణ సంఘం ఇక్కడి రు 10 లక్షల ఖర్చులో 250 ఇండ్ల నిర్మాణానికి రూపొందించిన పథకాన్ని ఆమోదింప వలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది. ఇటువంటి పథకం ఆంధ్రలో ఇదే మొదటిది. దీనిని ఆమోదిస్తే కేంద్ర సహాయం లభిస్తుంది.

వాగపూర్, ఆగస్టు 10: విదర్భలోని మొత్తం తొమ్మిది జవుళి మిలులను లేపటనుంచిమూసివేయదలచినట్లు చేసిన ప్రకటనను, బొంబాయి ప్రభుత్వ సలహాపై ఉపసంహరించుకోవటం జరిగింది.

ముద్రిత గ్రంథాల జాబితా

ఈ 15 న ఆవిష్కరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: దేశంలో యింతవరకు ముద్రితమైన గ్రంథాల జాబితాను యీ 15 వ ఆవిష్కరిస్తారు. కేంద్రశాస్త్రీయపరిశోధన, సాంస్కృతికవ్యవహారాలశాఖ ఆధ్వర్యంలో యిది తయారైంది. పండితులకు, పాఠకులకు వృద్ధికి సహాయపడడంకోసం, ప్రభుత్వం దీనిని ప్రకటిస్తున్నది.

ఆంగ్లంలోను, రాజ్యాంగం గురించిన తదితర ప్రాంతీయ భాషలలోను యింతవరకు ముద్రితమైన గ్రంథాల జాబితాను ఒకపద్ధతిలో, సమగ్రంగా ప్రకటించటానికి కృషిజరిగినట్లు ప్రభుత్వం తెలియజేసింది. కలకత్తాలోని జాతీయగ్రంథాలయంలోఉన్న కేంద్ర గ్రంథాలయం దీనిని ప్రకటిస్తున్నది.

గ్రంథాలయాలచట్టం ప్రకారం, దేశంలోని ప్రకటనలు, తొలుప్రకటించే గ్రంథాలను ఒక్కొక్క ప్రతినంపుట, కలకత్తా జాతీయగ్రంథాలయానికి, మరో మూడు గ్రంథాలయాలకు పంపవలసిఉంది. ఇప్పుడు వెలువడుతున్నయీ జాబితా, అస్సామీ, బెంగాలీ, ఆంగ్లము, గుజరాతీ, హిందీ, కన్నడము, మళయాళము, మరాఠీ, ఒరియా, పంజాబీ, సంస్కృతము, తమిళము, తెలుగు, ఉర్దూభాషల్లో వచ్చిన గ్రంథాలకు అధికారమూలంగా ఉంటుంది.

ఈ 15 న ఆవిష్కరిస్తున్న తొలి సంచికలో, 1957 అక్టోబర్ డిశెంబర్ త్యాన్, కలకత్తా గ్రంథాలయానికివచ్చిన గ్రంథాలపేర్లు ఉంటాయి. ప్రస్తుతం దీనిని త్రైమాసిక సంచికగా ప్రకటిస్తూ క్రమంగా నెల నెలా ప్రకటిస్తారు.

మొదటి సంచికలో సుమారు 8200 గ్రంథ నామాలున్నాయి. ప్రతి గ్రంథానికి పూర్తి వివరాలు ఉంటవి.

చిన్న పత్రికలకు కాగితం సరఫరా

త్వరలో కొత్తపథకం అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: పరపమైన ధరలకు చిన్నపత్రికలకు ముద్రణాకాగితము అందుబాటు అయ్యేందుకు వీలుగా భారతప్రభుత్వం త్వరలో ఒక పథకమును అమలుజరుప దలచారు.

ఇవ్వాళ లోక్‌సభలో వాణిజ్య, పరిశ్రమల సహాయమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో శ్రీ వి. పి. నయార్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ పథకం పీరైస్ పెండింగ్ కాలంలో పదిటన్నులకు మించి కాగితం వాడకంలేటవి చిన్న పత్రికలకు, పరాపరి కాగితమును దిగుమతి చేసుకొనలేనివారికి ఉపయోగిస్తుందని చెప్పారు.

హుగ్లీనదిలో పడవమునిగి 25 మంది మృతి

కలకత్తా, ఆగస్టు 10: ఇక్కడికి 14 మైళ్ళదూరంలోఉన్న బారక్‌పూర్ వద్ద, హుగ్లీ నదిలో ఒక నాటుపడవ మునిగిపోగా, 25 మంది మరణించి ఉంటారని భావిస్తున్నారు. వీరిలో ముగురు స్త్రీలు, ముగ్గురుపిల్లలుకూడా ఉన్నట్లు తెలుస్తున్నది.

పడవలో ఉన్న మొత్తం 30 మందిలోను, అయిదుగురినిమాత్రం రక్షించారని యిక్కడికి అందిన వార్తలనుబట్టి తెలిసింది.

ఇతర పక్షాలతో సహకారం

ప్రజా సోషలిస్టులకు శ్రీ లిమాయే హితవు

మధుర, ఆగస్టు 10: ఇతరపక్షాలతో సహకారం విషయంలో ప్రజాసోషలిస్టుపక్షం సార్వత్రికమైన ఒక విధానాన్ని ఏర్పరుచుకొనే వరకూ ఆ పక్షంతో తమ పక్షం సహకరించటం సాధ్యం కాదని సోషలిస్టు (లోహియా వర్గం) వాయకుడు శ్రీ మధు లిమాయే అన్నారు.

కమ్యూనిస్టు, కాంగ్రెస్ ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయటానికి తమతో సహకరించవలసిందిగా ప్ర. సో. ప. నాయకుడు శ్రీ గంగాశరణ్ సిన్హా సోషలిస్టు పక్షానికి విజ్ఞప్తి చేసినప్పుడు సంగతి తెలిసిందే. శ్రీ లిమాయే నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ సిన్హా విజ్ఞప్తి ప్రస్తావని తెచ్చి ఇట్లన్నారు: సమష్టి ప్రయత్నం చేయటానికి సోషలిస్టు పక్షాన్ని ఆహ్వానించే ముందు ప్ర. సో. ప. తన స్థితి ఏమిటో తెలుసుకొనాలి. తన కాళ్ళమీద తాను నిలబడటం నేర్చుకోవాలి.

కేరళలో కాంగ్రెసుతో చిన్న భాగస్వామిగా వుండి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని మార్చాలని ఈ పక్షం ఉద్దేశిస్తున్నదా? అట్లాగే బెంగాలులో కమ్యూనిస్టుల అధికారత, ఒరిస్సాలో గణతంత్రపరిషత్తు అధ్యక్షతగల వ్యతిరేక పక్షాల స్థానాన్ని తాను పొంద వలసున్నదా?

కేరళలో పరిస్థితిని గురించి శ్రీ లిమాయే ఇట్లా అన్నారు! అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వం రాజీనామా ఇచ్చి, పోలీసులచే కాల్పులు జరిపించి నందుకు ప్రజలకు క్షమాపణ చెప్పకొని తిరిగి ఎన్నికలకు నిలబడాలి. 144-వ సెక్షన్‌ను వినియోగించటం, లాఠీచార్జులు చేయించటం, కాల్పులు జరిపించటం, జిల్లాలలో అభివృద్ధి నిరోధకమైన ఒప్పందం చేసుకోవటంతో కమ్యూనిస్టు ప్రభుత్వం దేశంలో కాంగ్రెస్ దుష్పరిపాలన సాగటానికి పదవకాశం కలిగిస్తోంది. కేరళలోకమ్యూనిస్టులదుష్చర్యలు ఇతరచోట్ల కాంగ్రెస్ వారి దుష్చర్యలకు ప్రతిఘటనను చాలా బలహీన పరచాయి. ఏమైనాసరే పదవులు నిలబెట్టుకోవాలనే ఆతృతలో కమ్యూనిస్టులు దేశం మొత్తంమీద ఇంకా తాము ప్రతికూల పక్షస్థులనే మాటను మరిచిపోయినట్లున్నారు.

కేరళలో కాంగ్రెసుపక్షం అవలంబిస్తున్న పద్ధతులనుకూడా శ్రీ లిమాయే విమర్శించారు. మద్రాసురాష్ట్రంలోని రామనాథపురంలో పోలీసులు కాల్పులు జరిపితే నోరత్తని కాంగ్రెస్ వారు కేరళలో పోలీసుకాల్పులు జరిగినందుకు కేంద్రం రాజీనామాను కోరటం అనుచితం అన్నారు.

మతము - రాజకీయాలు

"మతం కేవలం ఆధ్యాత్మిక అనుభూతికీ సత్యాన్వేషణకూ, నిత్యపదార్థ విజ్ఞానసాధనకూ సంబంధించినదే అయితే, ఇక దానిపేరిట వివాదాలూ ఘర్షణలూ ఎందుకు జరగాలి?"

డా॥ తారాచంద్

మానవుని చరిత్ర రెండు కేంద్రాలను ఆధారంచేసుకుని సాగుతున్నది-మతం, రాజకీయం. మానవులు పురాతనకాలంనుంచీ వివిధ తత్వాలకు చెందిన ముఠాలుగానే ఉంటున్నారు. ప్రతిమతంలోనూ అనేకశాఖలున్నాయి. ప్రతిశాఖకూ బోలెడుకథ ఉంది. కొన్ని శాఖలు మిగులున్నాయి-కొన్ని శాఖలు చరిత్రలో మాత్రమే మిగిలి ఉన్నాయి. కొన్ని గతించి తిరిగి తలెత్తుతున్నాయి. మతాలను వాటిశాఖలను విజ్ఞానశాస్త్ర ప్రకారం వర్గీకరణం చేయడం అసాధ్యం. ఒకే సూత్రాన్ని అందరూ నమ్మరు.

ఏ మతంం విలువ దానిది. పోలికలు పెర్కొని మెరుగులు దూపెట బూనుకొనడం అవివేకమవుతుంది. ఆ పలు మతాలన్నింటికీ సామాన్య ధర్మమేమిటి? అన్ని మతాలనూ ఏకం చేయగల సామాన్యధర్మం ఏదైనా ఉన్నదా? బౌద్ధమతం మొదట మొదట దేవుని ఉనికి ప్రసాదనే చేయలేదు. ఇస్లాంలో దేవుడొక్కడే - వారి ప్రవక్త మహమ్మద్ దివ్యత్వాన్ని ఆస్వాదించాడు. క్రైస్తవులు దేవుని త్రిభాత్మక స్థితిలో విశ్వాసంకలవారు. మానవుడు వివిధ కర్మలను ఆచరిస్తూ పుట్టుతూ గిట్టుతూ నిరంతరనిర్వాణం చెందుతాడని బౌద్ధుల సిద్ధాంతం. మానవుడు అల్లా సేవకుడనీ, మానవుని అల్లా స్వీకరించనూవచ్చు లేక శాశ్వతంగా తిరస్కరించనూవచ్చు అని ఇస్లాంమతం. క్రీస్తులో విశ్వాసం ఉంచే మానవుడతప్పులనుంచి గట్టెక్కడానికి పేపాదనీ, క్రీస్తును మధ్యవర్తిగా దేవుడుపంపించాడనీ క్రైస్తవుల విశ్వాసం. కొంటె మూల సిద్ధాంతాలలోనే చాలా తేడాలు ఉన్నాయి.

అయితే వివిధ మతులను అర్థంచేసుకొనడంలో వారు అనుసరించే ఆచారాలను, పద్ధతులను గూడా గమనించడం అవసరం. ప్రతిమతానికీ రెండు భాగాలున్నాయి. వ్యక్తికి సంబంధించిన అంశాలు, సమాజానికి సంబంధించిన అంశాలు. వ్యక్తి అనుభవం మూల అంశం. అయితే వ్యక్తిగత అనుభవాలు వివిధంగా ఉంటాయి. ఒకరి అనుభవానికి ఇంకొకరి అనుభవానికి పొంతనం ఉండదు. అయినా అనుభవాలను వర్గీకరించవచ్చు. కొందరి పదవి అనేవారు. రాజులకు అధ్యక్షులున్నారు. పూర్వం డెనాన్ధర్కులో రాజుగారి చేతులు స్పృశిస్తే చాలు పిల్లలు బాగా ఎదుగుతారనీ, పంటలు బాగా పండుతాయనీ నమ్మి, పిల్లలను, ధాన్యాలను రాజువద్దకు తెచ్చేవారు. ఇంగ్లండు రాజులు రాణులు కూడా, "తాకితే చాలు, వ్యాధులు పోతాయి" అని ప్రజలు నమ్మేవారు; రెండవ చార్లెస్ లక్షమందిని స్పృశించాడట. రోమన్ చక్రవర్తులు తాము పూజింపబడుతూ 'జూపిటర్' అవతారమనుకునేవారు. ముస్లింరాజులు దేవుని ఛాయలు (జిల్లే అల్లా) అని చరిత్రలో వ్రాసి ఉంది. "రాజును సందర్శిస్తే భగవంతుడు స్ఫురిస్తాడు" అని అక్బరు అనేవాడు: అబుల్ ఫజల్ వ్రాశాడు. దలైలామా, టిబెట్‌కు మతగురువు, పరిపాలకుడు కూడాను.

హిందూధర్మశాస్త్రాలలో చెప్పినవియమాలు రాజుబంటు అనే భేదంలేకుండా అందరికీ వర్తిస్తాయి. అలాగే ఖురాన్‌లోనూ హదీత్‌లోనూ ముస్లిములందరూ పాటించవలసిన 'హరా' (నిబంధనలు) ఉన్నాయి. రోమన్ కాథలిక్ చర్చి, ప్రజలపైనా రాజులపైనా కూడా అధికారం కలిగిఉండేది. కాని ఈ మతాల వాగధికతల గతిమారినే, రాజుకూ మతాధిపతులకూ చాలాసంఘర్షణలు సంభవించినట్లు విదితమవుతుంది.

పాశ్చాత్యదేశాలలో ఈ ఘర్షణ అనేకవందల సంవత్సరాలు సాగింది. పోప్ బోనిఫేస్ (1294-1808) తాను ప్రపంచంలోకల్లా ఉత్తమ అధికారిగని ప్రకటించుకున్నాడు; రోమన్ చక్రవర్తిని, ఇంగ్లండ్ రాజునూ, ఫ్రాన్సు రాజును తన తాబేదారులుగా చూడసాగాడు. ఆ కాలంలో సాంఘికవ్యవస్థ కొంచెంకొంచెం మారుతూ ఉంది. వర్తకులు మధ్యతరగతులవారూ రాజులకు ప్రాముఖులుగా ఉంటూ పరిపాలనకు ఒకరూపత సిద్ధపరచేయడానికి కృషిచేస్తున్న కాలం. పోప్ ఈవిధంగా పరిపాలనలో ప్రవేశం కల్పించుకొనడం వారికి గిట్టలేదు. పోగా ఒకదేశంలో రాజుకు విధేయులుగా ఉంటూ మరోచోట ఉండే పోపుకు గూడా విధేయులుగా వ్యవహరిస్తూ ఉండడం రోమ్‌లో ఉండే చర్చికి ధనాన్ని పంపించివేయడం వారికి ఇష్టంలేకపోయింది.

అప్పుడు సంస్కరణోద్యమం ప్రారంభమయింది. మార్టిన్ లూథర్ చేసిన ప్రబోధాలు రుచించసాగాయి. అయితే దినిమూలంగా సంఘర్షణలు రక్తపాతం తలెత్తనీచాయి. ముఖ్యంగా ఫ్రాన్సులో 80 ఏళ్ళ పాటు జరిగిన హింసలు రక్తపాతం జరిగి, రాజకీయవాదులు అలసిపోయి, మత ప్రసక్తి ఇకతమకు కూడదని నిర్ణయించుకున్నారు. ఇంగ్లండులో రోమన్ కాథలిక్కులు ప్రొటెస్టెంటులు తగాదాపడి అనేకులను చలేదమవాం చేసుకున్నారు. తతిగాదాల ఘర్షణలు యూరప్‌లో జనాభాకూడా తగ్గిపోయింది! అష్టదిక్పతి-పదిహేడవ శతాబ్దంలో-రాజకీయాలను మతానికి దూరంగా ఉంచాలని గ్రహించుకున్నారు. ప్రస్తుత పాశ్చాత్య రాజ్యాలన్నీ మత ప్రసక్తి లేనివే.

ఇస్లాందేశాల చరిత్ర కొంతభిన్నంగా ఉంటుంది. ఇస్లాంలో మతిమీద హింసలు సంఘర్షణలు కొనసాగుతూ, కలిసిగా ఎదుగుతూ ఉంటాయి. వారి సిద్ధాంతాలు ఏమిటి అనే ప్రశ్న వైపు చాలా రక్తపాతం జరిగింది. ఇటీవలే షియారాజులు సున్నీలను వారు హింసలూ పెట్టారు. అలాగే అక్బర్

(5 వ పేజీ చూడుడు)

సంపాదకునకు లేఖలు

నాగూరు ఫిర్కా హరిజనుల ఇబ్బందులు

ఆర్యా, నాగూరు ఫిర్కాలో హరిజనులకు గృహవసతులు లేకపోవుట చాలా యిబ్బందిపడుతున్నారు. ఒక్కొక్క ఇంటిలో నాలుగయిదు కుటుంబాలు నివసించుటచేత అనారోగ్యము కూడా కలుగుచున్నది.

పెదబుడిడి గ్రామ హరిజనులు ఇండ్ల స్థలములగూర్చి ప్రభుత్వమునకు విజ్ఞప్తులను అందజేశారు. పంచాయితీ ఉద్యోగి వచ్చి వారి ఇబ్బందులు చూచారు. వెంటనే గృహవసతి ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చారుకూడా. ఇంతేవరకు ఆ విషయమై పై అధికారులు శ్రద్ధతీసుకోవడము లేదు. కనుక ఈ ఫిర్కాలో గృహనిర్మాణ పథకాలను రూపొందించి వెంటనే వారి ఇబ్బందులను ప్రభుత్వం నివారించగలదని ఆశించుచున్నాను.

పెదబుడిడి: రేవళ్ళ పకీరువాయుడు, (నాగూరు మండల కాంగ్రెసు అధ్యక్షులు).

* * *

నగరిప్రాంతానికి పశుగ్రాసం

ఆర్యా! నగరి పరిసర గ్రామాదులలో వర్షాభావంవల్ల కుసారు మూడు మాసములకాలంగా, పసువులకు మేతకు గడ్డిలభించక, వ్యవసాయపనులకు పుష్కలంగా పశువులకు పయోగించు పశువులకు పయోగం, ఆకు, అలములు మేయవలసివచ్చుచున్నది. ఇప్పుడు అదికూడ దొరకడంలేదు. మేతలు చాలని వ్యవసాయ పశువులును, యితర పశువులును, గొపయూహామును బక్కచిక్కినవి. ఆంధ్రపత్రిక సంపాదకీయం సూచించిన విధముగా, పరిస్థితులు యీవిధంగానే కొద్దిరోజులు కొనసాగిన, పశువధమునకు యీ ప్రాంతం గురికావలసివచ్చును. తాలూకా అంతటనుగూడా పశుగ్రాసమునకు తంటాలుపడుచున్నారు.

ప్రభుత్వము వెంటనే తగుచర్యలు తీసుకొని, యిచ్చటికి విరివిగా పశుగ్రాసమును సరఫరా చేయించడమేగాక, యిచ్చట కొద్దిగ పండిన స్వర్ణకొయగడ్డి వ్యాపారులు అధికలాభములకు యితర దూరప్రాంతములకు తరలించుకొని పోవటనుకూడా అరికట్టి పశుసంతతిని కాపాడవలయునని కోరుచున్నాను.

దామరపాకం, వల్లూరు సుబ్రహ్మణ్యం.

* * *

వీరవాసరం: - మచ్చపురి రోడ్డు పరిస్థితి

ఆర్యా! వీరవాసరం - మచ్చపురి రోడు గోతులుపడి చాలా అధ్వాన్నంగా ఉన్నది. మచ్చపురి, వీరవాసరం, గ్రామస్థులకు ఈ రోడ్డు

పశ్చిమాసియానుంచి ఆంగ్లో అమెరికన్ సేనల ఉపసంహారణ

తీవ్రమైన సమస్య అని గ్రోమికో వ్యాఖ్య

న్యూయార్క్, ఆగస్టు 10: పశ్చిమ రాజ్యసమితి అత్యవసర సర్వసభ్య సమావేశంలో పాల్గొనే నిమిత్తం సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో ఆయన తోడి ఉద్యోగులు నేడు ఇక్కడికి విమానంలో వచ్చారు.

"పశ్చిమాసియా సమస్య పరిష్కరించడానికి ఒక మార్గం అన్వేషించవలసి ఉన్నది. ఆ మార్గాన్ని వెంటనే అన్వేషించడం అవసరం" అని శ్రీ గ్రోమికో విమానాశ్రయంలో పత్రికావిలేఖరులతో చెప్పారు.

సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుష్చేవ్ సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనరని ఆయన అన్నారు.

"లెబనాన్‌నుంచి అమెరికన్ సైన్యాలను, జోర్డాన్‌నుంచి బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరించే సమస్య చాలా తీవ్రమైనదని సోవియెట్ యూనియన్ భావిస్తున్నది. ఇకముందుకూడా దానిని చాలా తీవ్రమైన సమస్యగానే పరిగణిస్తుం"దని శ్రీ గ్రోమికో ప్రకటించారు.

శ్రీ గ్రోమికో ఇలా చెప్పారు: "ఈ సమస్య పరిష్కారానికి దోహదమిచ్చే ఫలితాలు సాధించడానికి సమితి సర్వసభ్య సమావేశంలో సోవియెట్ ప్రతినిధులు యావచ్ఛక్తితో కృషి చేయగలరు.

చైనాప్రాతినిధ్యం

"చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ సమితిలో న్యాయంగా తీసుకుపోవలసిన స్థానాన్ని ఆక్రమించాలనే మేము కోరుతున్నాము. ఇది ఎంత శీఘ్రంగా జరిగితే అంతమంచిది."

పశ్చిమాసియా పునర్నిర్మాణానికి సోవియెట్ యూనియన్ ఇతర దేశాలతో చేతులుకలిపి కృషిచేస్తుందా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ గ్రోమికో ఇలా చెప్పారు:

"పశ్చిమాసియా దేశాల స్వాతంత్ర్యానికి భంగం కలిగించని విధంగా అగ్రరాజ్యాలు, సహాయం చేయగలిగిన స్థితిలో ఉన్న ఇతర దేశాలు ఆ ప్రాంతానికి ఆర్థికంగా సహాయం చేయాలని సోవియెట్ యూనియన్ కోరుతున్నది."

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డ్ చేసిన ప్రతిపాదనలను కూలంకషంగా పరిశీలించడానికి తగిన వ్యవధి లేకపోయినదని శ్రీ గ్రోమికో చెప్పారు. ఆయన త్వరలోనే శ్రీ హామర్ షెల్డ్‌ను కలుసుకొంటారని తెలుస్తున్నది. శ్రీ గ్రోమికో వెంట 18 మంది రాజకీయ నిపుణులు వచ్చారు.

ప్రతినిధులసమాలోచనలు

సర్వసభ్య సమావేశంలో ప్రాక్పశ్చిమ దేశాల వాదోపవాదాలకు వాంఛనీయ ఇక్కడ వివిధ దేశాల ప్రతినిధులు సమాలోచనలు సాగిస్తున్నారు.

శ్రీ హామర్ షెల్డ్ తన పథకాన్ని వివరించి అగ్రరాజ్యాల ప్రతినిధులతో రహస్య చర్చలు జరుపుతారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డుల్లెస్, సంయుక్త అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి డాక్టర్ మహ్మూద్ ఫౌజీ త్వరలో ఇక్కడికి రానున్నారు.

పశ్చిమాసియానుంచి ఆంగ్లో అమెరికన్ సైన్యాలను వెంటనే ఉపసంహరించాలని రష్యా కోరుతున్నది, ప్రధానంగా దీనిని గురించే చర్చలు జరుగుతవి. పశ్చిమాసియాలో స్థిరత్వం నెలకొనేటట్లు చేయడానికి చర్చలు జరిపితే తమ సైన్యాలను ఉపసంహరించగలమని బ్రిటన్, అమెరికాలు చెప్పవలవు.

ఐక్ పాల్గొనే సూచన

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ సర్వసభ్య సమావేశానికి హాజరై అమెరికా వైఖరి వివరిస్తూ ప్రసంగిస్తారని వాషింగ్టన్‌నుంచి వచ్చిన వార్తలలో ఉన్నది. అమెరికా ప్రతినిధులు దానిని ధృవపరచలేదు.

శ్రీ ఐసెన్‌హోవర్ హాజరయ్యే అవకాశం లేకపోలేదని, హాజరయ్యేపక్షంలో అమెరికా వాదం వివరించి వాషింగ్టన్‌కు తిరిగివస్తారని, తర్వాత క్రీడల్లో అమెరికా తిరుగుప్రయాణ వ్యవహారం నడిపిస్తారని వైట్ హౌస్ సమాచారశాఖ కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగర్టీ వాషింగ్టన్‌లో చెప్పారు.

స్వీడెన్‌కు రష్యా విజ్ఞప్తి

స్టాక్‌హోమ్, ఆగస్టు 9. పశ్చిమ ఆసియానుంచి ఆంగ్లో అమెరికన్ సేనలను ఉపసంహరించాలనే ప్రతిపాదనను బలపరచమని కోరుతూ సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుష్చేవ్ ఈరోజున స్వీడెన్ ప్రధాని శ్రీ టాగే ఎర్లాండర్‌కు లేఖపంపారు.

ఇక్కడి సోవియెట్ రాయబారి ఆ లేఖను స్వీడన్ ప్రధానికి అందజేశారు.

ఆగస్టు 8 తేదీన వ్రాసిన ఈ లేఖలో "పశ్చిమాసియా పరిస్థితి మూలంగా శాంతికి భంగం కలిగే ప్రమాదం ఇంకా ఉన్నది"ని శ్రీ క్రుష్చేవ్ తెలియజేశారు.

యుద్ధప్రమాదం

లండన్, ఆగస్టు 10: పశ్చిమాసియాలో యుద్ధం సంభవించే ప్రమాదం "ఇంకా చాలా తీవ్రంగా ఉన్న"దని సోవియెట్ ప్రధాని శ్రీ క్రుష్చేవ్ నేడు ప్రకటించారు.

"ఆ ప్రాంతంలో విదేశాల సేవల దోక్యం అంతం చేయడానికి, సామ్రాజ్యవాదుల సైన్యాలు లెబనాన్, జోర్డాన్ దేశాలనుంచి వైదొలగేటట్లు చేయడానికి సోవియెట్ యూనియన్ యావచ్ఛక్తితో కృషి చేస్తుందని" శ్రీ క్రుష్చేవ్ చెప్పారు.

కేంద్రరిపబ్లిక్‌లో నిర్మించిన బ్రహ్మాండమైన హ్యాచిలెన్ జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ క్రుష్చేవ్ పై విధంగా చెప్పారు.

అమెరికన్ విమానంపై కాల్పులు

కెయిరో, ఆగస్టు 10: సిరియా భూభాగం మీదుగా పోతున్న అమెరికన్ విమానంపై సిరియన్ విమానవిధ్వంసక శతఘ్నిదళాలు కాల్పులు జరిపినట్లు న్యూఢిల్లీ వార్తాసంస్థ నేటిరాత్రి ప్రకటించినది.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ సర్వసైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అబ్దుల్ హకీమ్ అమర్ ఈ వేళ సిరియా లో ఒకానొక రంగంలోని సైనిక దళాలను పర్యటించారు. ఫీల్డ్ మార్షల్ అమర్ క్రింద టి గురువారం డమాస్కస్‌కు వెళ్ళారు.

బ్రహ్మాండమైన జలవిద్యుత్కేంద్రం

రష్యాలో క్యుబిషెవ్ వద్ద నిర్మాణం

మాస్కో, ఆగస్టు 9: క్యుబిషెవ్ వద్ద వోల్గానదిపై నిర్మించిన జలవిద్యుదుత్పాదక కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు, సోవియెట్ ప్రధాన మంత్రి శ్రీ నికితా క్రుష్చేవ్ ఇవాళ ఝుగులోవస్కోకు వెళ్ళారు. ఇంతకు పెద్దదైన జలవిద్యుదుత్పాదక కేంద్రం ప్రపంచంలో మరెక్కడా లేదట.

యూరోపియన్ రష్యా అంతటికీ, ఒక విద్యుత్ సరఫరావ్యవస్థ నెలకొల్పడానికి చేసే ప్రయత్నాలలో క్యుబిషెవ్ జలవిద్యుత్కేంద్ర నిర్మాణం మొదటి ప్రయత్నం. ఇందులో 210 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయగల 21 టర్బైన్ జనరేటర్లు ఉన్నాయి. ఇంజనీర్లు 560 మైళ్ళదూరాన మాస్కాలో ఉండి దూరనియంత్రణ సాధనాల ద్వారా, ఈ జలవిద్యుత్కేంద్రాన్ని నడుపుతారు. ఆ పని కేంద్రంలో యంత్రాలున్నచోట వలసరుమాత్రమే పనిలో ఉంటారు.

వోల్గానదిపై ఈ విద్యుత్కేంద్ర నిర్మాణం 7 సంవత్సరాలక్రితం ఆరంభిమైంది. దీని నిర్మాణంలో నైపుణ్యం చూపిన 5080 మంది కార్మికులకు సుప్రీం సోవియెట్ అధ్యక్షుమండలి పతకాలను బహూకరించినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

మతము-రాజకీయాలు

(4 వ పేజీ తరువాయి)

చోట్ల కర్మాలియన్లను, ఇస్లామియన్లను, వాహబీలను నానా యాతనలూ పెట్టారు. పాశ్చాత్య ప్రాబల్యంవల్ల ఇస్లాంవేదాలలో మతి ప్రభావం కొంత తగ్గసాగింది. పరిశ్రమలు పెరిగి మధ్యతరగతి ప్రజలు చైతన్యవంతులైనకొద్దీ ఈవిద్వేషాలు పోతాయి. ఇప్పటికే అనేక ముస్లిందేశాలు మతసహనం ఉండాలనే రాజ్యాంగసూత్రాలను ఆమోదించివాయి. టర్కీ, లెబనాన్, ఇరాక్ లలో పరిపాలనలో మతి ప్రసక్తికూడదు. సిరియాలోనూ అంతే అయినా అధ్యక్షుడు ముస్లిం అయి వుండాలి—ఇంగ్లండులోనూ రాజు ఆంగికన్ చర్చికి చెందినవాడే అయి ఉండాలి. ఈజిప్టులో మతి వ్యాయసాధాలనుతోలగించారు—రాజ్యమతం మాత్రం ఇస్లాం. ఇండోనీషియాలో మతివిషయంలో సంపూర్ణస్వేచ్ఛగుంది.

మతం అనేది మనిషికి అతిముఖ్యమైన్నదే. ఇదివరకు ఇదివరకు సంబంధించినదికాదు. కేవలమిది వ్యక్తిగత విషయం. ఇదివరకు ఇదివరకు సంబంధాల విషయంలో మతిప్రభావం జోక్యమూ ప్రయోజనకారికాదు. ఇక నీతులు, న్యాయాలు మతానికి సంబంధించినంతవరకూ, మానవుల అనుమతికి లోబడి అమలు జరగవలసినవే. తగాదాలు వీటివిషయంలోనే సంభవిస్తున్నాయి. పాంథిక ఆర్థిక రాజకీయ సూత్రాలు సమయానుకూలంగా మారుతూఉండేవి—వాటికి మతప్రసక్తి అనవసరం-అని మారకపోతే సంఘంలో తగు సంస్కరణలు ఉండవు. అంగుళవలనే క్రీస్తు ఇలా అన్నారు. "సీజర్‌కు సమర్పించాల్సింది సీజర్‌కు సమర్పించు; దేవునికి సమర్పించాల్సింది దేవునికి సమర్పించు."

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 11:

వెండి-100 తులాలు-	రు 188-11-0
బంగారం - తులం -	రు 106-10-0
వవరసు - —	రు 71-0-0

ఆసియా కార్మికగోష్ఠి

కౌలాలంపూర్‌లో యీ 26 నుంచి ప్రారంభం

కౌలాలంపూర్, ఆగస్టు 10:— ఆసియా కార్మిక గోష్ఠి యీనెల 26 నుంచి 30 వరకు ఇక్కడ జరుగుతుంది. స్వతంత్ర కార్మిక సంఘాల అంతర్జాతీయ సమాఖ్య దీనిని ఏర్పాటు చేస్తున్నది.

కలకత్తాలోని యీ సంస్థ కళాశాల ప్రధానాచార్యుడు యీ గోష్ఠి నిర్వాహకుడు అయిన శ్రీ వి. యస్. మధురీ నేడిక్కడికి వచ్చారు:

ఆసియా నలుమూలలనుంచీ, కార్మిక సాయకులు యిందులో పాల్గొంటారనీ, యీ గోష్ఠి యుగిసినప్పిమ్మట, ఆసియా ప్రాంతీయ సమావేశం జరుగుతుందనీ శ్రీ మాధురీ చెప్పారు.

పంటల పోటీలో బహుమతి గ్రహీతలు

పందెపు గుఱ్ఱాలతో సమం-రాష్ట్రపతి వ్యాఖ్య

కోయంబత్తూరు, ఆగస్టు 10: విశేషంగా పండించి పంటల పోటీలో బహుమతులు పొందినరైతులు, బండి లాగడం చేతగాకుండా పందెములలో గెలిచేగుఱ్ఱాలతో సమం' అని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అన్నారు.

ఇక్కడి వ్యవసాయ పరిశోధనా సంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ, వ్యవసాయదారులందరూ నేలను అంటిపెట్టుకొని ఉంటూ, ఎకరం ఉన్నా, అర ఎకరం ఉన్నా సరే ఇప్పటికంటే ఎక్కువ పండించాలనీ లేకపోతే ఆహార సమస్య తీరదని రాష్ట్రపతి హెచ్చరించారు.

విదేశాలకు కోతుల ఎగుమతి

అనంతశయనం సంజాయిషీ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: దేశంలో అవసరానికిమించిన కోతులు వున్నాయనీ అందువలన వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇవ్వాళ లోక్‌సభలో చెప్పారు.

దేశంలో వైద్య పరిశోధనకు వినియోగించడంకోసం కోతులను విదేశాలకు ఎందుకు ఎగుమతి చేస్తున్నారని ఒక సభ్యుని ప్రశ్నకు సభాపతే సమాధానం ఇచ్చారు.

అంతకు పూర్వం శ్రీ ఎస్. యస్. దాసు ప్రశ్నకుసమాధానంగా పోలియోటికాలమందు వుత్పత్తికి పనికివచ్చేవాటిని పోనులకుమించి బరువుగల కోతుల ఎగుమతిని అనుమతించినట్లు శ్రీ నిత్యానందకర్ గో చెప్పారు.

కీ॥ శే॥ వీణ విద్వాన్ సాంబశివ అయ్యర్

పుర ప్రముఖుల సంతాపం

మద్రాసు, ఆగస్టు 11: పరిపాలనలు నిన్న ఆడియారులోని కళాక్షేత్రం వద్ద సమావేశమై సంగీతకళానిధి, వైణిక మహావిద్వాన్ కరైకుడి సాంబశివ అయ్యర్ మరణమునకు సంతాపం తెలియజేశారు. సమావేశంలో శ్రీ రాజగోపాలాచారితో సహా అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీ సెర్మాగండి శ్రీనివాసఅయ్యర్, మురిరి సుబ్రహ్మణ్య అయ్యర్, శేర్మాదేవి సుబ్రహ్మణ్య శాస్త్రి, డాక్టర్ వి. రాఘవన్, శ్రీమతి రుక్మిణీ దేవి కీర్తి శేషుని ప్రతిభను ప్రశంసించి జోహార్లు అర్పించారు. శ్రీ యం తుల మేనమామ వాసుదేవాచార్య, శ్రీ సి. రాజగోపాలాచారి కూడా మాట్లాడారు.

శ్రీ సాంబశివ అయ్యర్, వాసుదేవాచార్యులాంటి మహా మహులను చేర్చి శ్రీమతి రుక్మిణీ దేవి కళాక్షేత్రమును పవిత్ర క్షేత్రముగా మార్చారని రాజాజీ అన్నారు.

కష్టమ్సు, ఎక్సైజు సుంకాలవల్ల ఆదాయం

కలకత్తా, ఆగస్టు 11: 1957 మార్చిలో తేలు, భూమి, విమానాశ్రయమ్సు సుంకాలద్వారా రూ 1767 లక్షల ఆదాయంరాగా, 1958 మార్చిలో రూ 1308 లక్షల ఆదాయం వచ్చినట్లు వాణిజ్యసమాచార, గణాంకవిభాగం వారు నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

కేంద్ర ఎక్సైజు సుంకాలవల్ల 1957 మార్చిలో రూ 1765 లక్షల ఆదాయం రాగా, 1958 మార్చిలో రూ 2605 లక్షల ఆదాయం వచ్చినట్లు కూడా ఆ ప్రకటనలో ఉంది.

1957 ఏప్రిలు లగాయతు 1958 మార్చి వరకు దిగుమతి సుంకాలవల్ల రూ 14977 లక్షలు, ఎగుమతి సుంకాలవల్ల 2432 లక్షలు, భూమి కష్టమ్సు సుంకాలు మొదలైనవాటివల్ల రూ 509 లక్షలు, విమానకష్టమ్సు సుంకాలవల్ల రూ 2020 లక్షలు కేంద్ర ఎక్సైజు సుంకాలవల్ల రూ 27288 లక్షలు వచ్చాయి. కాగా 1956 ఏప్రిలు లగాయతు 1957 మార్చి వరకు దిగుమతి సుంకాలవల్ల రూ 14818 లక్షలు, ఎగుమతి సుంకాలవల్ల రూ 3007 లక్షలు, భూమి కష్టమ్సు సుంకాలు మొదలైనవాటివల్ల రూ 3[illegible] లక్షలు కేంద్ర ఎక్సైజు సుంకాలవల్ల రూ 18909 లక్షలు వచ్చాయి.

పాకిస్తాన్ వ్యవహారాల్లో విదేశాలజోక్యం తగదు

ముస్లింలీగ్ అధ్యక్షుని హెచ్చరిక

ఢాక్కా, ఆగస్టు 10: పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాల్లో విదేశాల జోక్యంలేకుండా నివారించడం తమ పార్టీ లక్ష్యాలలో ఒకటని ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఖాన్ అబ్దుల్ ఖయ్యూంఖాన్ లీగ్ కౌన్సిల్ సమావేశంలో చెప్పారు.

ప్రాచ్య, పాశ్చాత్యరాజ్య కూటములు పాకిస్తాన్ రాజకీయాల జోలికి రాకుండా దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

కాశ్మీర్ సమస్య

శ్రీ ఖయ్యూంఖాన్ కాశ్మీర్ సమస్య విషయం ప్రస్తావించి, "భారతప్రధాని నెహ్రూ ఈ వివాదం శాంతియుతంగా పరిష్కారమవడానికి బొత్తిగా అవకాశంలేకుండా చేశారు. కాబట్టి భారతదేశంతో యుద్ధం తప్ప కాశ్మీర్ సమస్యకు మరో పరిష్కారం లేదు. కాశ్మీర్ సమస్యను బిక్కరాజ్య సమితి తేల్చివేయగలదన్న నమ్మకం వాకు లేదు. భారతదేశం యుద్ధం తప్పనిపరి" అని శ్రీ ఖయ్యూంఖాన్ స్పష్టంచేశారు.

పాక్ విదేశాంగ విధానం

లీగ్ కౌన్సిల్ రెండురోజుల సమావేశం ఇవాళే ఆఖరైంది.

ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగవిధానం, పడక్లోక్రతం ముస్లింలీగ్ అధికారంలో ఉండగా రూపొందినదే అయినా ఇప్పుడది ముస్లింలీగ్‌కు నచ్చలేదు. పాకిస్తాన్ ఆరబ్ ప్రజల మధ్య నిజమైన సద్భావము పరస్పర సహకారం పెంపొందించేటట్లుగా పాకిస్తాన్ విదేశాంగవిధానం మారాలని ప్రభుత్వాన్ని కోరుతూతూ సమావేశంలో తీర్మానించారు.

చౌదరి గులాం అబ్బాస్ తలపెట్టిన కాశ్మీర్ విమోచనోద్యమాన్ని సమర్థిస్తూ అబ్బాస్‌ను తిదితిరులను వెంటనే విడుదలచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పాకిస్తాన్ ప్రజల అభిమతానికి, ఆశయాలకు అనుగుణంగా ఉండేట్లు కాశ్మీర్ విధానాన్ని మార్చడం అవసరమని, ఇందుకోసం అఖిలపక్ష సమావేశం జరపాలని ప్రభుత్వానికి సూచించారు.

ఎన్నికలు

'సవంబరు 15వ తేదీన ఎన్నికలు జరుపుతామని ప్రభుత్వం ప్రకటించాలి; లేకపోతే దేశవ్యాప్తంగా ముస్లింలీగ్ ఉద్యమం లేవదీస్తుం'ని హెచ్చరిస్తూ తీర్మానించారు.

తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌లనుంచి మొత్తం 360 మంది సభ్యులకు 300 మంది ఈ సమావేశానికి హాజరైనారు.

కర్నూలుతాలూకాఆయుర్వేద వైద్యుల సమావేశం

కర్నూలు, ఆగస్టు 8: ఆయుర్వేద వైద్యుల సమావేశం శ్రీ వేదాల తిరుమల వెంకట రామానుజస్వామి అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలికి అనుబంధంగా తాలూకా మహామండలిని నిర్మాణం చెయ్యటానికి ప్రతినిధులు తమ తమ ప్రసంగాలలో ఉత్సాహాన్ని కనపరచారు. మహామండలి నిర్మాణబాధ్యతకలిగిన గుర్తించిన మీదట ఈదిగువ సభ్యులతో కర్నూలు తాలూకా మహామండలి నిర్మాణం చేశారు.

శ్రీ హరిదాసు పెద్దకృష్ణయ్య అధ్యక్షులుగాను, శ్రీ పారంగ బలరామయ్య కార్యదర్శిగాను, మరి అరుగురు సభ్యులతో కార్యవర్గాన్ని యేర్పాటు చేశారు. మరొక సభ్యుని కార్యవర్గంలో చేర్చుకోటానికి అవకాశమిచ్చారు.

గ్రామాలలోని అక్షరాస్యులైన రిజిస్టర్డు వైద్యులకు ఉద్యోగాలివ్వటానికి ఆంధ్రప్రభుత్వం తన పంపిణీతను వ్యక్తపరచినందుకు సమావేశంలో హర్షాన్ని వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు.

శ్రీ రామానుజస్వామి అధ్యక్షతతో పీఠంనుండి వైద్యమండలికి తమ శుభాకాంక్షలను అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధానకార్యదర్శి శ్రీ ప్రకాశచంద్ర శతపథి అంతిమోపన్యాసమిచ్చారు.

కార్యవర్గ సభ్యులు: శ్రీ పి. వెంకట సుబ్బయ్యశర్మ, పంతింగి సుబ్రహ్మణ్యజయనులు, తెలకపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి, నిడుదూరు లక్ష్మయ్య, ఆచంట సత్యనారాయణ, సయ్యదు అమీరుద్దీన్ సాబు గారలు.

వైకుంఠ విమానం కూలి 34 గురి దుర్మరణం

లండన్, ఆగస్టు 9: బెంఘాజీ నుంచి లండన్ బయలుదేరిన వైకుంఠ విమానం, విమానాశ్రయం నుంచి పైకెగిరిన కొద్ది సేపట్లోనే పేలిపోయింది. అందులో నిమొత్తం 54 మందిలోనూ 34 గురు మరణించారు. ప్రయాణీకులు 47 గురిలోనూ 16 గురు విమానచోదకులు 7 గురిలోనూ 4 గురు మాత్రం బ్రతికారు.

ఇది సెంట్రల్ ఆఫ్రికన్ విమాన సంస్థకు చెందిన విమానం.

నూలు రంగుల ధరల అదుపు

పా॥ గో॥ జిలా చేనేత కార్యకర్తల విజ్ఞప్తి

పాలకొల్లు, ఆగస్టు 6: ఇటీవల నూలు రంగుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవనీ, పరిస్థితులు ఈవిధంగానే మరికొంతకాలం ఉంటే, చేనేత పారిశ్రామికులు నిరుద్యోగులయ్యే ప్రమాదం ఉన్నందున, ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ పశ్చిమగోదావరి జిల్లా చేనేత కాంగ్రెసు కార్యకర్తలు నిన్న ఇక్కడ సమావేశమై విజ్ఞప్తిచేశారు.

జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి సుమారు 100 మంది కార్యకర్తలు, సభికులువచ్చారు శ్రీ కాళ్ళ కోటిపేరయ్య అధ్యక్షత వహించారు. శ్రీ సమితి విరకోటయ్య తమ ప్రారంభోపన్యాసంలో "ఇలా అన్నారు. గతివారం, పదిరోజులుగా అన్నిరకాల నూలుధరలు రంగులు, రసాయనముల ధరలు విపరీతంగా పెరిగిపోయి. కానీ చేనేత బట్టలధరలు మాత్రం ఏమీ పెరగలేదు. చేనేత పారిశ్రామికులు ఎప్పటికప్పుడు ఏదో విపరీతపరిస్థితులను ఎదుర్కోవలసి వస్తున్నదేకాని, పరిశ్రమకు సిరత్వం కల్పించటంలేదు. అప్పుడప్పుడు వస్తున్నయిటువంటి చిక్కులను అధిగమించడానికి వీరికి ఉన్నశక్తి అంతా ఉడిగిపోవుతున్నది. ఈ పరిశ్రమకు మిల్లు వోటీనుంచి శాశ్వతమైన రక్షణ చేకూర్చేందుకు కార్యకర్తలంతా దీక్షవహించాలి. ఇప్పుడు విపరీతంగా పెరిగిన నూలు రంగులు రసాయనముల ధరలను అదుపులో పెట్టటకు ప్రభుత్వంవెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోటిపేరయ్య ప్రసంగిస్తూ, ఈ జిల్లాలో చేనేత కాంగ్రెసును పాపించుకొని సుమారు 15 సంవత్సరాలు అయిందనీ, అప్పటినుంచి పరిశ్రమకు కలుగుచున్న అనేక క్లిష్ట సమస్యలను పరిష్కరించేందుకు కృషిజరుగుతూ ఉందనీ చెప్పారు. గతంలో నిర్వహించిన ఉద్యమాల ఫలితంగా. ప్రభుత్వం సహకార సంఘాలకు కొంతవరకు ఆర్థిక సహాయం చేస్తున్నదని కానీ అన్ని సంఘాలకు అవసరమైన పూర్తిపెట్టుబడి లభ్యం కాకపోతున్నందువల్ల చేనేతకు ప్రత్యేకంగా ఒక బ్యాంకును నెలకొల్పాలని చేనేత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నదనీ తెల్పారు.

ప్రభుత్వం వెంటనే కల్పించుకొని చేనేత పరిశ్రమకు ముఖ్యమైన నూలు రంగులు, రసాయనముల ధరలను తగ్గించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలనీ, చేనేత పరిశ్రమరక్షణకు చీరలు దోవతులు కొటాయించాలనీ విజ్ఞప్తిచేశారు. శ్రీ నీలిరామారావు మొదలైనవారు కూడా ప్రసంగించారు.

సాయంత్రం ప్రణాళిక క్రింద ఇస్తున్న ముదిరా విహారకార సంఘాలలోని చేనేత వారికి మాత్రమే కాకా బిడిగా పని చేసుకుంటున్న పారిశ్రామికులకు కూడా లభింపజెయ్యాలని, చేనేత పరిశ్రమకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పాలని, చేనేత వస్త్రాల నిల్వపై బ్యాంకులచేత అప్పులు మంజూరు చెయించాలని సమావేశం కోరింది.

ప్రభుత్వభూములు పంపిణీ చేయాలి

గరిష్ఠ ప్రమాణం పనికిరాదు

అమలాపురం, ఆగస్టు 9: కోనసీమ అభివృద్ధి మండలి సాధారణ సమావేశం శ్రీ జె.వి.బి. రావుగారి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వాధీనంలో గల 33 లక్షల ఎకరాల బంజరును ముందు భూమిలేని పేదలకు పంచాలనీ, వ్యక్తుల భూములకు గరిష్ఠ ప్రమాణం నిర్ణయించరాదనీ. ఇకముందు సంపాదించే వాటికి ఆ నిబంధన వర్తింప జేయాలనీ, సూచిస్తూ తీర్మానించారు. ఇకముందు వాటికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే సందర్భాలలో జాయింటు స్టాక్ కంపెనీలను, పాడి, పశుపోషణ క్షేత్రాలు, సమర్థతతో నడక్కగా నిర్వహించే క్షేత్రాలు, మినహాయించాలనికోరారు. హిందీ విషయమై పార్లమెంటు నిర్ణయం చేసే వరకు స్కూల్ ఫైనల్‌కు హిందీని నిర్బంధం చేయడ్ యిదా చేయాలని అభ్యర్థించారు.

శ్రీ రావిపాటి ఆంజనేయులు విజ్ఞప్తి

తెనాలి, ఆగస్టు 8: ప్రతి తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాలు తమ తమ ప్రాంతాలలో ఆగస్టు 15వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించాలనీ, ఆరోజున ఊరేగింపులు, జండాప్రతిష్ఠ, పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టుట, నిరోధ కార్యక్రమాలు జరుపాలనీ, గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రావిపాటి ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

చిన్న మొత్తాల పొదుపు

విద్యార్థులవద్ద నిర్బంధ వసూళ్లు

ఆంధ్ర శాసనసభలో ప్రశ్నలు

హైదరాబాదు, ఆగస్టు 11: చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం పందిర్భంగా విద్యార్థులవద్ద నిర్బంధంగా డబ్బు వసూలు చేసుకున్నారనేది అబద్ధమని ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఇవ్వాళ శాసనసభలో అన్నారు.

కృష్ణాజిల్లా పటమట, పెదమబూరు, తల్లూరులలో విద్యార్థులనుంచి తలకు రూ. 5/-లు చొప్పున వసూలుచేసిన మాట నిజమాఅని ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగారు. దానికి సమాధానంగా మంత్రి అటువంటి నిర్బంధచేయనీమీ లేదన్నారు. అయితే విద్యార్థులలో పొదుపుపరిణతం ప్రోత్సహించటం ప్రభుత్వ విధానమనీ, డబ్బు దాచి, పెట్టుబడి పెట్టేటట్టు వారికిచెప్పి ప్రోత్సహిస్తున్నారనీ తెలిపారు.

బిడ్డలు తమ ప్రారంభోపన్యాసంలో "ఇలా అన్నారు. గతివారం, పదిరోజులుగా అన్నిరకాల నూలుధరలు రంగులు, రసాయనముల ధరలు విపరీతంగా పెరిగిపోయి. కానీ చేనేత బట్టలధరలు మాత్రం ఏమీ పెరగలేదు. చేనేత పారిశ్రామికులు ఎప్పటికప్పుడు ఏదో విపరీతపరిస్థితులను ఎదుర్కోవలసి వస్తున్నదేకాని, పరిశ్రమకు సిరత్వం కల్పించటంలేదు. అప్పుడప్పుడు వస్తున్నయిటువంటి చిక్కులను అధిగమించడానికి వీరికి ఉన్నశక్తి అంతా ఉడిగిపోవుతున్నది. ఈ పరిశ్రమకు మిల్లు వోటీనుంచి శాశ్వతమైన రక్షణ చేకూర్చేందుకు కార్యకర్తలంతా దీక్షవహించాలి. ఇప్పుడు విపరీతంగా పెరిగిన నూలు రంగులు రసాయనముల ధరలను అదుపులో పెట్టటకు ప్రభుత్వంవెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోటిపేరయ్య ప్రసంగిస్తూ, ఈ జిల్లాలో చేనేత కాంగ్రెసును పాపించుకొని సుమారు 15 సంవత్సరాలు అయిందనీ, అప్పటినుంచి పరిశ్రమకు కలుగుచున్న అనేక క్లిష్ట సమస్యలను పరిష్కరించేందుకు కృషిజరుగుతూ ఉందనీ చెప్పారు. గతంలో నిర్వహించిన ఉద్యమాల ఫలితంగా. ప్రభుత్వం సహకార సంఘాలకు కొంతవరకు ఆర్థిక సహాయం చేస్తున్నదని కానీ అన్ని సంఘాలకు అవసరమైన పూర్తిపెట్టుబడి లభ్యం కాకపోతున్నందువల్ల చేనేతకు ప్రత్యేకంగా ఒక బ్యాంకును నెలకొల్పాలని చేనేత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నదనీ తెల్పారు.

ప్రభుత్వం వెంటనే కల్పించుకొని చేనేత పరిశ్రమకు ముఖ్యమైన నూలు రంగులు, రసాయనముల ధరలను తగ్గించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలనీ, చేనేత పరిశ్రమరక్షణకు చీరలు దోవతులు కొటాయించాలనీ విజ్ఞప్తిచేశారు. శ్రీ నీలిరామారావు మొదలైనవారు కూడా ప్రసంగించారు.

సాయంత్రం ప్రణాళిక క్రింద ఇస్తున్న ముదిరా విహారకార సంఘాలలోని చేనేత వారికి మాత్రమే కాకా బిడిగా పని చేసుకుంటున్న పారిశ్రామికులకు కూడా లభింపజెయ్యాలని, చేనేత పరిశ్రమకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పాలని, చేనేత వస్త్రాల నిల్వపై బ్యాంకులచేత అప్పులు మంజూరు చెయించాలని సమావేశం కోరింది.

ప్రభుత్వభూములు పంపిణీ చేయాలి

గరిష్ఠ ప్రమాణం పనికిరాదు

అమలాపురం, ఆగ

తాడికొండలో కుట్టుపని కేంద్రం

శ్రీ ఎస్. కె. డేచే ప్రారంభోత్సవం

తాడికొండ, ఆగస్టు 7: జాతీయ విస్తరణ సేవాకేంద్రం ఆధ్వర్యాన ఈ గ్రామంలో ఏర్పాటైన మహిళల కుట్టుపని కేంద్రానికి నిన్న కేంద్రప్రభుత్వ సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే ప్రారంభోత్సవం జరిపారు.

స్త్రీలు మాత్రమే పురుషులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటే, జీవితంలో పురోగమిస్తుందనీ, మహిళా సమాజాలు పట్టణాలకు విద్య, సంగీతంతో పాటు చేతి వృత్తులను నేర్పాలనీ మంత్రి హితవు చెప్పారు.

ఆరోగ్య కేంద్రబద్ధ శ్రీ డేకు, గుంటూరు వైద్య కళాశాల ప్రధానాధ్యాపకుడు డా॥ జగన్నాథరెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు రామకృష్ణరావు, కృష్ణమూర్తి, డా॥ సత్యనారాయణ ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన విషయాలను తెల్పారు. సమాకార బ్యాంకు వద్ద కార్యదర్శి శ్రీ నరసింహశాస్త్రి, ఉన్నత పాఠశాలవద్ద ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. నరసింహరావు మంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీ డే, హరిజనవాడలో పంచాయతీసంఘం ఏర్పాటుచేసిన పతనమంది రానికి, రేడియోకు ప్రారంభోత్సవం జరిపారు. గాంధీ ఉద్యానవనంలో పబ్లిక్ టెలిఫోన్ కార్యదర్శి శ్రీ బి. ఎస్. మూర్తి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ గొగినేని వెంకయ్య మంత్రికి స్వాగతం చెప్పారు. గ్రామంలోని వివిధసంస్థలు సంయుక్తంగా ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ఇనాం రైతుల తరపున పంచాయతీ సభ్యుడు శ్రీ కె. చినపాపయ్య వేరొక విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

శ్రీ డే తమ ప్రసంగంలో ప్రభుత్వం ఈ గ్రామంలోని జాతీయ విస్తరణ కేంద్రానికు 12 లక్షలు (విదుపంపత్సరాలకు గాను) కేటాయించిందనీ, ఈ డబ్బును సద్వినియోగపరచుకోవలసిన బాధ్యత ప్రజలమీదే ఉన్నదనీ చెప్పారు. భారతదేశం ఇతరదేశాలనుంచి డబ్బు, యంత్రాలు తెప్పించుకుంటున్నా అదేలాక మంటే మిన్నగానే ఉన్నదని. ఇందుకు ప్రజలలోఉన్న ఐకమత్యమే ప్రధానకారణమనీ అన్నారు. శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి వందనసమర్పణం చేశారు. బాలికలు జాతీయ గీతం గానం చేశారు.

మంత్రివెంట జిల్లాకలెక్టరు శ్రీ కులీమ్, ప్రణాళికా శాఖాధికారి శ్రీ మూలకొండయ్య, స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ టి. సింహాద్రి, అభివృద్ధిశాఖ అధికారులు, తదితర ఉద్యోగులు ఉన్నారు. (స్వ. వి)

తూర్పుప్రాంత మండలి సమావేశం ఇటీవల దేశీయాంగమంత్రి పండిత గోవిందవల్లభ్ పంత్ అధ్యక్షతన జరిగింది.

మాంటుబోద్దు (మద్రాసు) టీ సెంటర్‌ను ఇటీవల శ్రీ చింతామణిదేశ్‌ముఖ్, శ్రీమతి దురాబాయ్‌దేశ్‌ముఖ్ సందర్శించారు. టీ సెంటర్ మేనేజర్ శ్రీమతి సి.ఆర్. పద్మ వారికి అతిథి అభిప్రాయసంకలనాన్ని చూపుతున్నారు.

రాష్ట్రపతి గౌరవార్థం రాజభవనంలో—మద్రాసు గవర్నరు బింగు నెలిన సందర్భంలో శ్రీమతి బిష్ణురామ్ మేథీ, రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్, గవర్నరు శ్రీ బిష్ణురాం మేథి.

కొలమడుగులో హత్యాప్రయత్నం

ముద్దాయిలు నిర్దోషులని సెషన్స్‌కోర్టు తీర్పు

చిత్తూరు, ఆగస్టు 8: కుప్పం తాలూకా కొలమడుగు గ్రామంలో గత సంవత్సరం అక్టోబరు 12 వ తేదిన కుప్పం జమీందారు అల్లుళ్ళు భావనారాయణరావు, ప్రకాశరావు, వారి పెద్దకొడుకు వేతారెడ్డి, చింతామను వెంకటప్పనే వ్యక్తిని హత్య చేయటానికి ప్రయత్నించారని శిక్షాస్మృతి 307, 109 నిబంధనలక్రింద కార్లిబూదూరు పోలీసులు చేసిన అభియోగాన్ని జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ ఆర్. వి. పీతారామారావు విచారించి, ముద్దాయిలు నిర్దోషులని తీర్పు చెప్పారు.

భావనారాయణరావు, ప్రకాశరావు నివసిస్తున్న భవనంపై 1957 అక్టోబరు 12 వ తేదిన సుమారు 50 మంది దాడి చేశారట. ఈ సందర్భంలో ఆత్మరక్షణకోసం భావనారాయణరావు, ప్రకాశరావు, వేతారెడ్డి సలహా పై గాలిలో తుపాకి పేల్చగా, ప్రమాదవశాత్తు గుండులో ఒకడైన వెంకటప్ప గాయపడ్డాడు.

ముద్దాయిల తరపున శ్రీయుతులు కె. రామబాఫం, చంద్రశేఖరన్, నేరారోపకుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ రాఘవన్ వాదించారు. (స్వ. వి.)

ఉద్యోగసాధక శాఖ ఉద్యోగుల పర్యటన

హైదరాబాదు, ఆగస్టు 9: సికిందరాబాదు (అసిస్టెంట్ రిక్రూయిటింగ్) ఉద్యోగసాధక సహాయోద్యోగి కెప్టెన్ భగవాన్‌సింగ్ ఈ నెల 18 వ తేదీన కరీంనగర్, చించోలి, గుల్బర్గా, అందోలా, పాన్‌పూర్, యాదగిరి ప్రాంతాల పర్యటనకు వెళ్లారు. సెప్టెంబరు 1 వ సికిందరాబాదుకు తిరిగివస్తారు.

సికిందరాబాదు బ్రాంచిరిక్రూయిటింగ్ ఆఫీసరు శ్రీ పి. ఆర్. టి. సోమన్నా ఈ నెల 22 వ సంగారెడ్డి, జోగిపేట, నారాయణ్‌ఖేడ్, మెదక్, వర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట పర్యటనకు వెళ్లారు. ఈ నెల 29 వ సికిందరాబాదుకు తిరిగివస్తారు.

గుంటూరులో విశ్రాంతి మందిరానికి రు 2½ లక్షలు

హైదరాబాదు, ఆగస్టు 10: నాగార్జునసాగరం మాడడానికి వస్తే వారి సౌకర్యానికి గుంటూరులో విశ్రాంతి మందిరం నిర్మించేందుకు భారత ప్రభుత్వం రు 2½ లక్షలు మంజూరు చేసింది

పారిశ్రామిక ఎస్టేట్లు అవసరాలకు ప్రత్యేకోద్యోగి

అక్కడికక్కడే పరిశీలించి దిగుమతి లైసెన్సులిచ్చే ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 9: ప్రతి రాష్ట్రంలోనూ ఉన్న పారిశ్రామిక ఎస్టేట్లను దర్శించి, వాటి దిగుమతి అవసరాలు దృష్ట్యా అక్కడికక్కడే లైసెన్సు నివ్వటానికి ఒక ప్రత్యేకోద్యోగిని వేయాలని ఆలోచిస్తున్నట్లు దిగుమతులు, ఎగుమతుల చీఫ్ కంట్రోలర్ శ్రీ యస్. యన్. బిల్గ్రామీ చెప్పారు.

లఘుపరిశ్రమల విషయంలోగూడా, వాటి అవసరాలను పరిశీలించినమీదట, పర్మిట్లు జారీ చేయటానికి వీలుగా, వాణిజ్య, పరిశ్రమలశాఖ డైరక్టర్లకు, కోటాలు యిస్తామన్నారు. వీరికి ఇనుము మినహా యితర లోహాలను కేటాయిస్తారు.

ఈ విధంగా లఘుపరిశ్రమలకు కావలసిన సామగ్రిని సరఫరాచేసే పెద్దసమస్య తీరిపోతుందని ఆంధ్ర వాణిజ్య మండలి ఏర్పాటుచేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ శ్రీ బిల్గ్రామీ తెలియజేశారు.

ఈ ప్రత్యేకోద్యోగిని, లఘుపరిశ్రమలు అధికంగా ఉన్న ఎస్టేట్లకు ముందు పంపుతామనీ, యీ పద్ధతి ఉపయోగకరంగా ఉన్నట్లయితే, మిగతా పరిశ్రమలకు గూడా యీ విధానాన్ని వర్తింపజేస్తామనీ వీరు అన్నారు.

కొందరు పారిశ్రామికులు సరుకు ఉంచుకొనిగూడా, లేనట్లు వ్యవహరిస్తున్నారంటూ, దీనికి ప్రతిగా వివిధవస్తువులు ఎంతెంత లోటుగా ఉన్నదీ తెలిపే పత్రాలను ప్రకటించాలని ఆలోచిస్తున్నామన్నారు. విదేశీ ద్రవ్యాన్ని ఆదాచేయడంగాను, 40 లేక 50 వేల టన్నుల వేరుశెనగ నూనె, పిటులను ఎగుమతి చేయవలసిందిగా మద్రాసులో సూచించారని చెప్తూ, యిట్లా చేసినందువల్ల దేశంలో వీటిలో అవస్థ పడతారనీ కొంటి యీ నూనెను ఆమోదించే వీల్లేదనీ వివరించారు.

మరో సంవత్సరం వరకూ విదేశీ ద్రవ్యానికి కటకట తప్పదన్నారు. భారీ యంత్రాల దిగుమతి 25 కోట్ల రూపాయలనుంచి 150 కోట్లకు, ముడిపదార్థాలు 50 కోట్లనుంచి 150 కోట్లకు పెరిగిందంటూ దీనివల్ల ప్రజలు గాభరా చెందనవసరం లేదనీ, జపాన్ జర్మనీ దేశాలు యింతకంటే పెద్ద పెద్ద చిక్కులనే ఎదుర్కోవలసి వచ్చిందనీ కూడా శ్రీ బిల్గ్రామీ తెలిపారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి

డబ్బు మంజూరు

హైదరాబాదు, ఆగస్టు 10: శ్రీకాకుళంజిల్లా బొబ్బిలి తాలూకా అలరంగి, ముగాడు, కోరాడ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసేందుకు రు 2,54,600 ప్రభుత్వం మంజూరు చేసింది. తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా గడ్డెనపల్లి, తుల్లపట్టణం, తిమ్మాపురం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసేందుకు రు 8,42,500 ప్రభుత్వం మంజూరు చేసింది.

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా చందవోలు, కర్లపాలెం, బొడాపాడు, యాజలి, పిటలఖాజీపాలెం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసేందుకు రు 4,52,500 మంజూరు చేశారు. పెద్దాపురం తాలూకా జగపతినగరం, చిల్లంగి, ప్రతిపాడు, కిర్లంపూడి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసేందుకు రు 8,12,800 మంజూరు చేశారు.

సంఘటితశక్తి అవసరం

యస్. కె. డే విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 8: కాయకష్టం చేయడంలోను, తెలివి తేటలలోను, భారతీయులు మరెవరికీ తీసిపోరనీ, అయితే కావలసిందల్లా సంఘటితశక్తి ఒక్కటేననీ, దానిని సమాజాభివృద్ధి కార్యక్రమం ఇవ్వగలదనీ, దాని సహాయంతో ప్రజలే ప్రభుత్వాధికారాలను చెలాయించగలరనీ, కేంద్రప్రణాళికా, అభివృద్ధిశాఖా మంత్రి శ్రీ యస్. కె. డే జిల్లాలో రెండురోజుల పర్యటనలో ఆయా గ్రామాలలో జరిగిన సభలలో విజ్ఞప్తిచేశారు.

మంత్రివెంట అభివృద్ధిశాఖ అసిస్టెంటు కమీషనరు శ్రీ సి. నరసింహం, శ్రీ కె. బి. లాల్, స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరు శ్రీ జి. సింహాద్రి వచ్చారు. బాపూజీనగరును మంత్రి సందర్శించారు. గృహస్థులు ఇండ్ల ఆవరణలలో పూలమొక్కలు, కూరగాయలు పెంచాలని కోరారు. చివకాకాని గ్రామంలో పోలీసులు నిర్మించిన పాఠశాల భవనాన్ని, కోడ్డును చూచారు. పోలీసులను ప్రశంసించారు. మంగళగిరిలో శ్రీ అన్నే సంజీవయ్య స్వాగతమిచ్చారు. పెదపుడ్లపూడి, గుగిరాల, కొలకలూరు, తిదితర గ్రామాలు పర్యటించారు. గ్రామీణులు వ్యవసాయం ప్రాముఖ్యం గుర్తించాలని సూచించారు. స్త్రీలు ముందుకువచ్చి ప్రజాసేవలో పాల్గొంటున్నందుకు అభినందించారు. లాం క్షేత్రంవద్ద జిల్లా వ్యవసాయోద్యోగి శ్రీ యస్. కోటేశ్వరాద్రి స్వాగతమిచ్చారు. మిరపపంటలు కొన్నిటిని మంత్రి తీసుకున్నారు. తిమ్మతోటలో మిరపమొక్కలు పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

తాడికొండలో కార్యక్రమం ముగించుకొని నాగార్జున సాగరం ప్రాజెక్టు పనులకి వెళ్లారు.

గ్రామాలలో తగాదాలు

కేంద్రమంత్రి సలహా

హైదరాబాదు, ఆగస్టు 9: గ్రామాలలోని తగాదాలు, గ్రామాలలోని ప్రజల చైతన్యశక్తి, శక్తికి నిదర్శనాలని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే అన్నారు. పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ గ్రామ పంచాయతీలు తగాదాలకు ఆశ్రయాలన్న విమర్శ తిరుగుగా వినబడుతూంటుందనీ, ప్రజలలోని ఆశక్తి కోసీదివంటివనీ శ్రీ డే చెప్పారు. కోసీది జలాలను ప్రజల సౌకర్యాలకు వినియోగించుకున్నటే గ్రామాలలోని ప్రజల శక్తిని కూడా నిర్మాణాత్మక పనులకు వినియోగించుకోవాలన్నారు. తగాదాలు-ఆఖరుకు భార్యాభర్తల మధ్య చిన్నచిన్న కలహాలైనా లేని గ్రామం అభివృద్ధిలోకివస్తుందన్న ఆశక్తిలేకు లేనే లేదని శ్రీ డే అన్నారు.

రిజిస్ట్రేషన్ నెం. T. 406/II/2158. పూర్తి రిజిస్టర్డ్
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అనుమతిపొందిన
శ్రీ జ్యోతీ కిసాన్ యాత్రా స్పెషల్ ట్రైన్.
సంపూర్ణ ఉత్తరదేశ - కాశ్మీర్‌లతో సహా
24-8-58 న భీమవరం నుండి బయలుదేరును. 35 క్షేత్రములు - 55 రోజులు - 6000 మైళ్ల యాత్రీకులకు. శుచిగాను, శుచిగాను, రెండుపూటలా భోజనం పూర్తి, బ్యాంకు, వైద్య, పడక సౌకర్యాలతో పూర్తి టిక్కెట్టు 1 కి రూ. 345/- లు. మాత్రమే.
జనరల్ మేనేజరు నాగు చెంకట్రామయ్య, యం. యల్. ఏ
ఆర్గనైజరు సుంకర వీరాస్వామి, నివాసములకు:
శ్రీ జ్యోతీ కిసాన్ యాత్రా స్పెషల్ ట్రయిన్ ఆఫీసు.
టెలిఫోను నెం. 121. | భీమవరం - ప. గో. జిల్లా.

నూనె మిల్లుల యజమానుల కందరికీ.....



1 నుండి 1½% వరకు అదనముగా నూనె పొందుటకు
"శక్తి సూపర్ బేబీ ఆయిల్ ఎక్స్‌పెల్లర్"
నన్నుకొనండి. నూనె విత్తులనుండి కావలసినంత నూనె వస్తుంది. చెక్కలో మిగిలే కొంచెము కూడా కలపివస్తుంది.
తయారు చేయువారు:
Sree Shakti Engineering Works (Pr) Ltd.,
Pratapnagar, BARODA-4.
Phone Nos: 2508 - 2047. ... Grams: SHAKTI.

కాల్గేట్ తో
శుభ్రముగా తోమినచో
మీ పండ్లు, చిగుళ్లు
భద్రముగా నుండును!



శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలి భాగమును, వెలుపలి భాగమును చాల శుభ్రముగా తోమును....మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టి పరచును! కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగానుంచండి
★ పైజామాలు ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు ★ గట్టివి ★ మీదువివి ★ మెత్తనివి.
లభించును! రీలక్స్ ఆరోగ్య దాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగాని లేదా మామూలుగాగాని.
సుందరమైన ప్లాస్టిక్ పిడిమీద శాశ్వతంగా వుండేటట్టు కుర్చి చెయబడిన నైలాన్ కుచ్చులు బిగించబడినవి
COLGATE Nylon TOOTH BRUSH
భారత దేశములోనెల్ల అత్యుత్తమమైన టూత్‌పేస్టులు చేయువారివే తయారు చేయబడినవి!

శ్రద్ధగా ఆలోచింపబడును
ఇండియన్ బ్యాంక్ లి॥
వారిచే
వర్తకం, వ్యాపారం, పరిశ్రమలకు సంబంధించిన యెటి సరియైన ప్రతిపాదనలైనా శ్రద్ధగా ఆలోచింపబడును.
మద్రాసు, పరిసర ప్రాంతములలో ఈ బ్యాంకుకు (28) ఆఫీసులు గలవు.
దక్షిణ ఇండియా యందంతటను అనేక బ్రాంచి ఆఫీసులు గలవు.
బొంబాయి, న్యూఢిల్లీ, కలకత్తా, కొలంబో, సింగాపూర్, కౌలాలంపూరు, మలాకా, సింగపూరులో బ్రాంచీలు గలవు.
విదేశీ మారకపు శాఖవారు ప్రతిరకమైన బ్యాంకింగు పనులు కలిగియుంటారు.
డి. పి. పార్థసారథి, సెక్రటరీ
VSK/IB/51

హత్యానేరంలో ముద్దాయి ఒప్పుకోలు వాజ్మూలం

సాక్ష్యంగా పనికి వస్తుందా రాదా? న్యాయమూర్తుల ద్వివిధాభిప్రాయం

హైదరాబాదు, ఆగస్టు 9: ఒక హత్యానేరంలో, నేరాన్ని ఒప్పుకొంటూ పోలీసులకు ముద్దాయి ఇచ్చాడని చెప్పే వాజ్మూలం సాక్ష్యంగా పనికివస్తుందా రాదా అనే సమస్యపై హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ పి. జగన్మోహనరెడ్డి, సంజీవరావు నాయుడు గారలు నిన్న ద్వివిధాభిప్రాయాలు ఇచ్చారు. ఆ వాజ్మూలం సాక్ష్యంగా పనికిరాదని న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి అన్నారు.

వాజ్మూలాన్ని సాక్ష్యంగాదాఖలు చేసుకోవచ్చునని, ముఖ్యంగా అందులో ముద్దాయికి అనుకూలంగా ఉండే అంశాలను వాడుకోవచ్చునని, అతనికి విరుద్ధంగా ఉండే అంశాలను తోసివెయ్యాలనీ న్యాయమూర్తి శ్రీ సంజీవరావు నాయుడు అన్నారు. ఈ అంశంపై న్యాయమూర్తులిద్దరూ తమ తమ తీర్పులను విడివిడిగా వ్రాశారు.

అయితే ఈ అభియోగంలో ముద్దాయి, ఖమ్మం సెషన్సుజడ్జి విధించిన జీవితశిక్షను 7 సంవత్సరాలకఠినశిక్షగా మార్చే తీర్పులోమాత్రం న్యాయమూర్తులిద్దరూ ఏకీభవించారు. ఈ అభియోగంలో ముద్దాయి బొజ్జంకి రాజం—కొత్తగూడెం గనుల కంట్రాక్టరులలో ఒకరు. అకస్మాత్తుగా వచ్చి తెలియని కోపంవచ్చి ఈ నేరం చేశాడు. కనుక హత్య చేసినట్టుకాక.. కొంచెం తక్కువ శిక్ష విధించాలని న్యాయమూర్తులు తీర్పు చెప్పారు.

నేరారోపకుల వివరాలిచ్చి: "1957 జూన్ 26 వ బూట్లు వెంకటిని తన ఇంటికి ముద్దాయి పిలవడం. ఇద్దరూ బాగా తాగారు. ముద్దాయికి ఒక స్త్రీతో అక్రమసంబంధం ఉన్నది. అంగుకు అతనితల్లి రాజమ్మ అభ్యంతరం పెడుతూండేది. తాగి పళ్ళు తెలియని స్థితిలో తన తల్లిని ముద్దాయి బాగా కొట్టాడు. సిమెంటు రాళ్ళపలకను ఆమె పై విసిరాడు. ఆ దెబ్బకు ఆమె అప్పటికప్పుడే మరణించింది. బూట్ల వెంకటి వద్దదామని పోగా, అతనినికూడా ముద్దాయి బాగా కొట్టాడు. బాగా గాయాలు తగిలినవి. మరునాడు వెంకటి మరణించాడు."

ఖమ్మం సెషన్సుజడ్జి కోర్టులో ముద్దాయిపై-రెండు హత్యలకూ-రెండు నేరాలు నమోదైనవి. తల్లిని చంపిన నేరంలో ముద్దాయి నిర్దోషి అని సెషన్సుజడ్జి తీర్పుచెప్పి రెండవ నేరానికి జీవితశిక్ష విధించారు.

బాగా తాగి తన ఇంట్లో వెంకటి అల్లరి చేస్తుండగా ఆ సంగతి అతని భార్యకు చెప్పుదామని వెళ్ళానని, తాను తిరిగి వచ్చేప్పటికి తనతల్లి చచ్చిపడి ఉన్నదనీ ముద్దాయి వాదన. తన తల్లిని వెంకటి బలవంతం చెయ్యబోగా తన మేనల్లుడు కొట్టాడనికూడా ముద్దాయి చెప్పాడు. అంటే తనతల్లిని వెంకటి చంపాడనీ, వెంకటిని తన మేనల్లుడు చంపాడనీ ముద్దాయి వాదన.

వెంకటిని చంపినది ముద్దాయి మేనల్లుడు అని ముద్దాయి చెప్పిన వాదనను న్యాయమూర్తులు తోసేశారు. "వెంకటి బాగా తాగి తనయింట్లో అల్లరి చేస్తున్నాడని వెంకటిభార్యకు చెప్పి రావడానికి ముద్దాయి వెళ్ళి ఉంటాడు. అతను తన యింటికి తిరిగి వచ్చేటప్పటికి అతనితల్లి చచ్చిపడి ఉండాలి. తనతల్లిని వెంకటి బలవంతం చేశాడనీ, చావకొట్టాడని ముద్దాయికి అతని మేనల్లుడు చెప్పిఉంటాడు. విషయం తెలియని కోపావేశంలో వెంకటిని ముద్దాయి కొట్టిఉండాలి. ఆ దెబ్బలకు వెంకటి మర్నాడు చచ్చిఉంటాడు. అందుచేత ఇది హత్యకాదు. అంతకంటే తక్కువ నేరం" అని న్యాయమూర్తులు తీర్పులో వివరించారు.

ముద్దాయి తరపున శ్రీ అడిని రామారావు, ప్రభుత్వంతరపున శ్రీ మీర్జా వాదించారు.

అమృతాంజనము



బాధలను లాగి వేస్తుంది

మీరే వాడి చూడండి
కొంచెం అమృతాంజనం తీసి చేతిలో వేసి బాధగా ఉన్న చోట మర్దనా చేయండి. నిమిషాలలో నొప్పి మాయమౌతుంది.

అమృతాంజనము నె వాడి చూడండి. 9 లో 7 రకాల బాధలను లాగి వేస్తుంది.

అమృతాంజనము 65 సం॥ పైగా పేరొందినది. తలనొప్పి, బాధలు, కీళ్ళ నొప్పులు, జెణుకులు, పళ్లనొప్పి మొదలైనవాటికి అమోఘంగా పని చేస్తుంది. బాధగా ఉండేచోట మాత్రం వాడటంవల్ల అమృతాంజనం మీకేమాత్రం హాని కలిగించదు.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1

AL.58.1 TE. EXEAEST

చెన్నపురి, రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు, హైదరాబాదు పీలుపు వసుపరించి రాశారు

మీ వాదలను కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతి వారిని సంప్రతించండి.

విజయవాడ: ప్రతినెల 12వ తేదీ(ఉ॥7-30-12-30;సా॥ 4-0—6-0 వరకు) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్ ఫోన్: 286.

రాజమండ్రి: ప్రతినెల 13 (ఉ॥ 7-30 సా॥ 4) కాంతి నివాస్. ఫోన్: 22.A

నెల్లూరు: ప్రతినెల 14వతేదీ(ఉ॥ 7-30—12-30) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్: 100

మదరాసు: ప్రతినెల 14వ తేదీ(సా॥ 4—7-30,) 15 (ఉ॥ 7-30—12-30, సా॥ 4—7-30)మరల26వ తేది (ఉ॥10-30—12-30; సా॥ 4—7-30) 27 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 10-0) ఉడ్‌లాండ్స్ హోటల్ ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్: 86461.

బెంగుళూరు: ప్రతినెల 16 వ తేది (ఉ॥ 8-30—12-30, సా॥ 4—7-30 మరల 25 (సా॥4—7-30) మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్ నెం. 5 సంపంగిటాంక్ రోడ్, ఫోన్: 2161.

మైసూరు: ప్రతినెల 17 (ఉ॥ 7-30—12-30; సా॥ 4—7-30) ఇంద్రభవన్ హోటల్ దన్వంతరి రోడ్. ఫోన్. 590.

హైదరాబాదు: (తిరుగుప్రయాణం)ప్రతినెల 27 వ తేదీ(సా॥4—7-30) 28వతేదీ(ఉ॥ 7-30-12-30) తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠీరోడ్, ఫోన్: 5591.

వేళ తప్పకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

వీరి విలువైన వైద్యసలహా పొందుటకు పై వేళలను గమనింపుడు.

వరములబలహీనత, అజీర్ణవ్యాధులు, మూలశంఖ, మూర్ఛ, బోదకాలు, రక్తదోషాలు వాతరోగము, అతిసారములు భగందరము, ఉబ్బసం, శ్వేతకుష్ఠు.

ఇతర వివరములకు:

Navratna - Kalpa Pharmacy,
Jullundur City (India)

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhuprasad.